


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 179 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | బుధవారం 19 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-



## బహుజనుల స్ఫూర్తి ప్రదాత

# సర్వాయి పాపన్న

**- సీఎం రేవంత్ రెడ్డి**

- అర్హులైన నేత, గీత కార్మికులందరికీ సంతృప్త స్థాయిలో పింఛన్లు అందిస్తాం
- ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- అక్టోబర్ 22న అధికారికంగా పండుగ సాయన్న జయంతి నిర్వహణ.
- ప్రాజెక్టు కాలువల గట్లపై ఈత, తాటి చెట్ల పెంపకానికి ప్రభుత్వం చర్యలు.



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నూతనంగా ఏర్పాటు చేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించి, ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, పీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అర్హులైన నేత, గీత కార్మికులందరికీ సంతృప్త (సాచ్యురేషన్) స్థాయిలో పింఛన్లు మంజూరు చేస్తామని పునరుద్ఘాటించారు. గీత కార్మికుల రక్షణకు ఇప్పటికే 50 వేల కాటమయ్య కిట్లు పంపిణీ చేశామని, ప్రమాదవశాత్తు చనిపోతే ₹5 లక్షల పరిహారం అందిస్తున్నామని, అలాగే వృత్తిని కాపాడేందుకు నీటిపారుదల కాలువల గట్లపై ఈత, తాటి చెట్లను నాటాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూచించినట్లు తెలిపారు. అక్టోబర్ 22న పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిన ఆయన, గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన సర్వాయి పాపన్న స్ఫూర్తి తెలంగాణ ప్రజల్లో శాశ్వతంగా నిలవాలనే ఉద్దేశంతోనే ట్యాంక్‌బండ్‌పై ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఇదే క్రమంలో కులవృత్తులను గౌరవిస్తూనే భవిష్యత్తు కోసం పిల్లలను తప్పనిసరిగా బడికి పంపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు సన్నబియ్యం భోజనం, పోషకాహారం అందిస్తున్నామని, ఏటీసీల్లో చేరే విద్యార్థులకు నెలకు ₹2 వేల స్కాలర్‌షిప్ ఇస్తున్నామని స్పష్టం చేస్తూ, బీసీ కులగణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ ద్వారా తమ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేస్తోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## పీఎం కేర్స్ ఫండ్‌కు రికార్డు స్థాయి నిధులు..

# రూ.8,452 కోట్లకు చేరిన కార్పస్!



- ఇప్పటి వరకూ ఇదే అత్యధిక కార్పస్
- పొదుపు ఖాతాల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్లకు నిధుల మళ్లింపు
- పెట్టుబడుల వ్యూహం మార్పుతో పెరిగిన రాబడి
- కొవిడ్ బాధితుల పిల్లల కోసం కొనసాగుతున్న ఖర్చులు

2

## ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలపై కేంద్రం కీలక ప్రతిపాదన..

# ఇక 20 ఏళ్ల వరకు నడపొచ్చా?



- ఈవీ, హైడ్రోజన్, సీఎన్‌జీ వాహనాల వయసు పెంచే ప్రతిపాదన
- గరిష్ఠ వయోపరిమితి 17, 20 ఏళ్లకు పెంపు
- అదనంగా ఐదేళ్ల జాతీయ పర్మిట్ ఆథరైజేషన్‌కు అవకాశం ఐదేళ్ల రుసుము రూ.82,500గా ప్రతిపాదన
- వాహన్ డేటాబేస్‌తో పేపర్‌వర్క్ తగ్గింపు

2

## 'ఆపరేషన్ సిందూర్'పై డిస్కవరీ చానల్ డాక్యుమెంటరీ..

# ఉలిక్కిపడిన పాకిస్థాన్!



»2

## వందేమాతరం అంటే నాటి బ్రిటీష్ పాలకులకు,

# నేటి కాంగ్రెస్‌కే భయం - బండి సంజయ్

- వందేమాతరం విషయంలో కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు
- స్వాతంత్ర్య దినోత్సవాల్లో వందేమాతరం గీతాలాపనను అడ్డుకోవడం దురదృష్టకరం
- నాటి బ్రిటీష్ పాలకులకు, నేటి కాంగ్రెస్ నేతలకు ఈ విషయంలో తేడా కనిపించడం లేదని వ్యాఖ్య
- దేశంలో కేవలం కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయని ఆరోపణ



»2

# మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి : హరీశ్ రావు

- రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని మండిపాటు
- పెద్ద తప్పు చేసి క్షమాపణల చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య
- కల్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు



»2

## ఈసీ లక్షలాది ఓట్లను తొలగించింది

**- మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ**




- ఓటర్ల జాబితా నుంచి భారీగా ఓట్లు తొలగించారని ఆరోపణ
- సుమారు 73 లక్షల ఓట్లు తొలగించారన్న మహేశ్ కుమార్ గౌడ్
- బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని విమర్శ
- ఈసీని కేంద్రం పాకెట్ సంస్థగా మార్చిందంటూ వ్యాఖ్య

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం (ఈసీ) విచక్షణారహితంగా లక్షలాది ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించలేదని,.......

»2

## మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

# మధ్య తీవ్ర వాగ్వాదం

- అభివృద్ధి పనుల జాప్యంపై మంత్రిని ప్రశ్నించిన ఎమ్మెల్యే
- గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణంపై ఎదురు దాడికి దిగిన మంత్రి
- కేసీఆర్ వల్లే రాష్ట్రం అప్పుల పాలైందన్న జూపల్లి కృష్ణారావు



**నేటి శుభోదయ, కొమురం భీం ఆసిఫాబాద్ :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహిం చిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో చోటు చేసుకున్న ఈ ఘటన, ఇరు పార్టీల మధ్య నెలకొన్న రాజకీయ వేడికి అద్దం పట్టింది. ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్ల పంపిణీతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, నియోజకవర్గంలో రూ. 2.50 కోట్లతో సమేల రోడ్డు, రూ. 1.50 కోట్లతో పాతగూడ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ, పనులు ఎందుకు ప్రారంభం కాలేదని మంత్రిని ప్రశ్నించారు. స్వయంగా మంత్రి ప్రారంభించిన పనులకే ఈ పరిస్థితి ఎదురైతే అభివృద్ధి ఎలా సాధ్యమని ఆమె నిలదీశారు. దీనిపై మంత్రి జూపల్లి స్పందిస్తూ, 2018 నుంచి 2023 మధ్య కాలంలో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు నిర్మించారో చెప్పాలని ఎమ్మెల్యేను ఎదురు ప్రశ్నించారు. దీంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం ముదిరింది. గత ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి, రైతుబంధు వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేశామని, మంత్రి వ్యాఖ్యలు సరికాదని కోవ లక్ష్మి కౌంటర్ ఇచ్చారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ, గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ. 8.25 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు.

## ఈసీ లక్షలాది ఓట్లను తొలగించింది

### - మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ

**మొదటిపేజీ తరువాయి..** ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియ వల్ల పేదలు, వలస కార్మికులే ఎక్కువగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం ఆచరణ సాధ్యం కాదని, పాత రికార్డులను సాకుగా చూపుతూ పౌరుల ఓటు హక్కును నిరాకరించడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎలాంటి పక్కా కారణాలు లేకుండా సుమారు 73 లక్షల ఓట్లను తొలగించారని, మరో 92 లక్షల ఓట్లను అనుమానిత జాబితాలో చేర్చారని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన, పోలింగ్ కేంద్రాల మార్పుల వల్ల తలెత్తిన సాంకేతిక సమస్యలు ఈ గందరగోళానికి కారణమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీల తరహాలోనే ఎన్నికల సంఘాన్ని కూడా తన 'పాకెట్ సంస్థ'గా మార్చుకుందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## వందేమాతరం అంటే నాటి బ్రిటీష్ పాలకులకు, నేటి కాంగ్రెస్‌కే భయం - బండి సంజయ్

**మొదటిపేజీ తరువాయి..** వందేమాతరం గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వందేమాతరం అనగానే ఒకప్పుడు బ్రిటీష్ పాలకులకు ఏ విధమైన భయం కలిగేదో, నేడు కాంగ్రెస్ పార్టీకి సైతం అదే భయం పట్టుకుందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ విషయంలో నాటి బ్రిటిష్ పాలకులకు, నేటి కాంగ్రెస్ నాయకులకు మధ్య పెద్దగా వ్యత్యాసం కనిపించడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేల వైఖరి చూసి దేశ ప్రజలంతా విస్మయం చెందుతున్నారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వందేమాతరం గీతాలాపనను నిరోధించడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. దేశంలో కేవలం కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు మాత్రమే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ రెండు పార్టీలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో దేశ ప్రజల్లో స్ఫూర్తిని రగిల్చిన ఈ గీతం పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరికాదని బండి సంజయ్ హితవు పలికారు.

## టోల్ ఫ్రీ నెంబర్ పేరుతో కమీషన్లు దండుకుంటున్నారు

### - పొంగులేటిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు

- 22ఏ నిషేధిత జాబితాలో పొరపాట్లను సరిదిద్దుతామని టోల్ ఫ్రీ నెంబర్ తీసుకొచ్చారన్న ప్రవీణ్ కుమార్
- ఈ టోల్ ఫ్రీ నెంబర్ వెనుక భారీ కుట్ర దాగుందని ఆరోపణ
- నిషేధత జాబితా నుంచి ఆస్తులను తొలగించడానికి 30 శాతం కమీషన్ అడుగుతున్నారని మండిపాటు



**మొదటిపేజీ తరువాయి..** హైవేలపై వాహనాల వద్ద టోల్ ఫీజు వసూలు చేసినట్లే.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కమీషన్లు దండుకుంటున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. 22ఏ నిషేధిత జాబితాలో పొరపాటున చేరిన ఆస్తులను సరిచేస్తామని ప్రకటించి తీసుకొచ్చిన 1800 599 4788 టోల్ ఫ్రీ నెంబర్ వెనుక భారీ కుట్ర దాగి ఉందని ఆయన విమర్శించారు. ఆ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయగానే ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి 30 శాతం కమీషన్ ఇస్తేనే పని పూర్తి చేస్తామని డీల్ మాట్లాడుతున్నారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు నేరుగా నిధులు వసూలు చేసుకోవడానికి ఈ నెంబర్‌ను ప్రవేశపెట్టారని మండిపడ్డారు. కష్టపడి సంపాదించుకున్న ఆస్తులను, చివరకు ఇందిరమ్మ ఇళ్లను కూడా నిషేధిత జాబితాలోకి తీసుకెళ్లి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకే కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని విమర్శించారు. గతంలో కలెక్టర్లు, ఎమ్మార్వోలకు తెలియకుండానే పొంగులేటి 'భూభారతి' ద్వారా 22 వేల లావాదేవీలు జరిపారని, దీనిపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని అన్నారు.

## పీఎం కేర్స్ ఫండ్‌కు రికార్డు స్థాయి నిధులు..

### - రూ.8,452 కోట్లకు చేరిన కార్పస్!

**మొదటిపేజీ తరువాయి..** పీఎం కేర్స్ ఫండ్ నిధులు సరికొత్త గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఈ నిధి మొత్తం విలువ రూ. 8,452.07 కోట్లకు వృద్ధి చెందింది. పెట్టుబడి వ్యూహాల్లో తీసుకొచ్చిన మార్పుల కారణంగానే ఈ స్థాయిలో వృద్ధి నమోదైందని తాజా ఆడిట్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో రూ. 7,173.03 కోట్లుగా ఉన్న నిధులు, ఏడాది ముగిసే సమయానికి గణనీయంగా పెరిగాయి. గతంలో నిధులన్నీ అధికంగా సేవింగ్స్ ఖాతాల్లోనే ఉండగా, ఇప్పుడు మెరుగైన రాబడి కోసం వాటిని ఫిక్స్‌డ్ డిపాజిట్లకు మళ్లించారు. ప్రస్తుతం మొత్తం నిధుల్లో రూ. 6,641 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉండగా, కేవలం రూ. 605.41 కోట్లు మాత్రమే సేవింగ్స్ ఖాతాల్లో ఉన్నాయి. అంటే పీఎం కేర్స్ మొత్తం నిధుల్లో దాదాపు 92.8 శాతం ఎఫ్‌డీలలోనే ఉన్నాయి. గడిచిన ఏడాదిలో ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా రూ. 469.38 కోట్ల వడ్డీ లభించగా, సేవింగ్స్ ఖాతాల ద్వారా కేవలం రూ. 5.77 కోట్లు మాత్రమే సమకూరింది. వీటితో పాటు స్వదేశీ విరాళాల రూపంలో రూ. 479.04 కోట్లు, విదేశీ విరాళాల రూపంలో రూ. 92.83 లక్షలు అందాయి. వివిధ ఏజెన్సీల నుంచి మరో రూ. 324.66 కోట్ల రిఫండ్‌లు కూడా ఈ ఖాతాలో చేరాయి. కొవిడ్-19 మహమ్మారి విజృంభించిన తరుణంలో, 2020 మార్చి 27న పీఎం కేర్స్ ఫండ్‌ను ఒక పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్ట్‌గా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విపత్కర పరిస్థితుల్లో తక్షణ ఆర్థిక భరోసా కల్పించడమే ఈ నిధి ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం ఈ ఫండ్ ద్వారా కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేయూతనిచ్చే 'పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్' పథకం కింద వ్యయం చేస్తున్నారు.

## ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలపై కేంద్రం కీలక ప్రతిపాదన..

### - ఇక 20 ఏళ్ల వరకు నడపొచ్చా?

**మొదటిపేజీ తరువాయి..** కమర్షియల్ ఎలక్ట్రిక్, హైడ్రోజన్, సీఎన్‌జీ వాహనాలకు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదన చేసింది. జాతీయ పర్మిట్ పరిధిలో ఉన్న ఈ వాహనాల గరిష్ఠ వయసును మరో ఐదేళ్లు పెంచాలని ప్రతిపాదించింది. దీనికి సంబంధించి కేంద్ర రహదారి రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం జాతీయ పర్మిట్ పరిధిలోని కొన్ని వాణిజ్య వాహనాలకు 12 ఏళ్లు, మరికొన్ని వాహనాలకు 15 ఏళ్ల వయోపరిమితి ఉంది. ప్రతిపాదన అమల్లోకి వస్తే ఎలక్ట్రిక్, హైడ్రోజన్, సీఎన్‌జీ వాహనాలకు ఈ పరిమితి వరుసగా 17 ఏళ్లు, 20 ఏళ్లకు పెరగనుంది. అయితే ఈ సడలింపు అన్ని కమర్షియల్ వాహనాలకు వర్తించదు. బ్యాటరీ, హైడ్రోజన్, సహజ వాయువుతో నడిచే వాటికే పరిమితం కానుంది. కాలుష్యాన్ని తగ్గించే వాణిజ్య రవాణాను ప్రోత్సహించడంలో భాగంగానే ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. జాతీయ పర్మిట్ ఉన్న వాహన యజమానులకు మరో వెసులుబాటును కూడా కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ప్రతి ఏడాది పర్మిట్ ఆథరైజేషన్ పునరుద్ధరించుకోవాల్సి ఉండగా.. ఇకపై ఒకేసారి ఐదేళ్లకు తీసుకునే అవకాశం కల్పించనుంది. వార్షిక రుసుము రూ.16,500గానే ఉంటుంది. ఐదేళ్లకు మొత్తం రూ.82,500 చెల్లించాల్సి ఉంటుంది. వాహనాలకు సంబంధించిన పత్రాల ప్రక్రియను కూడా సులభతరం చేయాలని కేంద్రం భావిస్తోంది. వాహన్ డేటాబేస్‌ను ఉపయోగించడం ద్వారా కాగితపు పనిని తగ్గించనుంది. తాత్కాలిక రిజిస్ట్రేషన్ నిబంధనల్లోనూ మార్పులు ప్రతిపాదించింది. బాడీ అమర్చని చాసిస్‌కు ఆరు నెలల తాత్కాలిక రిజిస్ట్రేషన్ ఇవ్వనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో దాన్ని ఒక్కోసారి 30 రోజులు చొప్పున పొడిగించే అవకాశం ఉంటుంది. ఈ ముసాయిదా నిబంధనలపై ప్రజలు, సంబంధిత వర్గాల నుంచి అభ్యంతరాలు, సూచనలు కోరారు. నోటిఫికేషన్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తేదీ నుంచి 30 రోజుల్లోగా అభిప్రాయాలు తెలియజేయాల్సి ఉంటుంది.

## 'ఆపరేషన్ సిందూర్'పై డిస్కవరీ చానల్ డాక్యుమెంటరీ.. ఉలిక్కిపడిన పాకిస్థాన్!

**మొదటిపేజీ తరువాయి..** 22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే దరఖాస్తును తిరస్కరించవద్దని మంత్రి సూచించారు. అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలించాలని చెప్పారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములను కాపాడాలని సూచించారు. నిషేధిత భూముల అంశంపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.



ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులు, ఫిర్యాదులపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. 22ఏ భూముల విషయంలో నిబంధనల పేరుతో ప్రజలకు అనవసర ఇబ్బందులు కలిగించకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

## మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి - హరీశ్ రావు

**మొదటిపేజీ తరువాయి..** సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు. భూములను నిషేధిత జాబితాలో పెట్టింది ప్రభుత్వమే కాబట్టి, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండా వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్ఎండీఏ, హుడా భూములను కూడా ఇప్పుడు 22A లో చేర్చి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కల్యాణలక్ష్మి పథకం 'సంతానలక్ష్మి'గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా బాధ్యులను చేస్తామని హెచ్చరిస్తూ, 22A భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

బుధవారం | హైదరాబాద్
19 - 08 - 2026
www.netisubhodaya.com
నేటి శుభోదయ



# నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులు



**బోనకల్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** బోనకల్ గ్రామంలోని బోసు బొమ్మ సెంటర్‌లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. "నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అనే ఆయన నినాదం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, పురోగతిలో యువత చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు."తుపాకీకి తూటా ఎలాగో.. భారత స్వాతంత్ర్య సమరంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అలాంటిది" అని కొనియాడుతూ, ఆయన చూపిన దేశభక్తి, త్యాగం, ధైర్యం మార్గంలో నడవాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మచ్చ గురవయ్య, ఎస్.కె. జాన్ పాషా, రషీద్, నన్నే, బాజీ, మున్న, సిద్ధు, వెంకన్న, అన్నమయ్య, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా, తులం బంగారం

# బకాయిలు విడుదల చేయాలి

### బీఆర్ఎస్ డిమాండ్.. తహసీల్దార్ కార్యాలయం ముట్టడి.. భారీ నిరసన ర్యాలీ



**నిజామాబాద్ రూరల్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో జరుగుతున్న ఆలస్యాన్ని నిరసిస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు సోమవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు రైతు బీమా పథకాలకు సంబంధించిన నిధులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించి, అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ... గతంలో పేదల పాలిట వరంగా మారిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు నెలల తరబడి నిధులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, రైతు కుటుంబాలకు కొండంత అండగా ఉండే రైతు బీమా పరిహారం కూడా సకాలంలో చెల్లించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల నిధులను తక్షణమే విడుదల చేయాలని స్పష్టం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ప్రభుత్వం స్పందించి బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోట రాజన్న సిరికొండ సర్పంచ్ సాయి చరణ్, మైపాల్, రాజ్ కుమార్, సిరికొండ మాజీ ఎంపీపీ ప్రకాష్, మాజీ సొసైటీ చైర్మన్ మైలారం గంగారెడ్డి, భూషణ్ రెడ్డి, సురేందర్, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, మాజీ జెడ్పీటిసి ఫిలిప్స్, నర్సారెడ్డి, అబ్బాస్, చీమనపల్లి ఎక్స్ సర్పంచ్ శివారెడ్డి, హుస్సేన్ నగర్ మాజీ సర్పంచ్ తిరుపతి, సిరికొండ మాజీ ఎంపీటీసీ కిషన్, మైలారం దయానంద్, మాజీ ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి,పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

- **దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించిన బహుజన వీరుడు**
- **హాజరైన సర్పంచ్ వానరాశి రాములమ్మ, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్, టి ఆర్ ఎస్ నాయకులు**
- **వెల్జాల్ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్**



**తలకొండపల్లి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ,కాంగ్రెస్ పార్టీ, బిజెపి,బీఆర్ ఎస్,టి ఆర్ ఎస్,నాయకులు, హాజరై, పాపన్న గౌడ్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ..నాటి దొరల గుత్తాధిపత్యాన్ని, అణచివేతను ఎదిరించి, సొంతంగా రాజ్యాన్ని ఏర్పాటు చేసిన ధీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు.బహుజన వీరుడిగా ఏకంగా గోల్కొండ కోటను ఏలిన చరిత్ర ఆయనకే దక్కిందని గుర్తుచేశారు.అటువంటి వీరుడి జయంతి వేడుకలను నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు, ఇతర నాయకులకు, సంఘ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు తిరుమణి ప్రకాష్ గౌడ్, గౌడ సంఘం పెద్దలు ఆయిల్ అంజయ్య గౌడ్, నరేందర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, లచ్చయ్య గౌడ్,తిరుమణి కృష్ణయ్య గౌడ్,వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్, మల్లేష్ గౌడ్, కిరణ్ గౌడ్,యుగంధర్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు పాలకవర్గం సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు..

## సదాశివపేట ESI డిస్పెన్సరీలో విధులకు హాజరుకాని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



**సంగారెడ్డి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** ESI బోర్డు అధికారులు వెంటనే విచారణ చేపట్టి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలిDYFI సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్సదాశివపేట ESI డిస్పెన్సరీలో కార్మికులకు సరైన వైద్య సేవలు అందడం లేదని డిమాండ్ చేస్తూ ఈరోజు DYFI ఆధ్వర్యంలో ESI ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా DYFI సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. ESIకి ప్రతి నెలా కాంట్రిబ్యూషన్ చెల్లిస్తున్న కార్మికులకు అందాల్సిన వైద్య సేవలు సదాశివపేట ESI డిస్పెన్సరీలో అందడం లేదన్నారు. డాక్టర్, ఫార్మసిస్ట్ తదితర సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో కార్మికులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.అత్యవసరమైన BP, షుగర్, థైరాయిడ్ వంటి పరీక్షలకు అవసరమైన పరికరాలు, మందులు, ల్యాబ్ సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కార్మికుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ESI బోర్డు అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, విధులకు సక్రమంగా హాజరుకాని డాక్టర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి. డిస్పెన్సరీలో రెగ్యులర్ డాక్టర్, ఫార్మసిస్ట్‌ను నియమించి, అవసరమైన మందులు, ల్యాబ్ మరియు వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలి.కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించే వరకు DYFI పోరాటాన్ని కొనసాగిస్తుందని అనిల్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో DYFI నాయకులు శ్రీకాంత్, నవీన్, కృష్ణ, అఫ్రోజ్, కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### అమ్మాయి పల్లి గ్రామంలో ఘనంగా 376వ జయంతి వేడుకలు



**చిన్నంబావి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని మంగళవారం అమ్మాయి పల్లి గ్రామంలో గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 1650 ఆగస్టు 18న ప్రస్తుత జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో జన్మించిన పాపన్న గౌడ్ స్ఫూర్తిదాయకమైన పోరాట చరిత్ర. ఈ ఏడాది ఆయన 376వ జయంతి సందర్భంగా ప్రజలు, వివిధ సంఘాల నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నారు. సాధారణ కుటుంబంలో జన్మించిన పాపన్న చిన్ననాటి నుంచే అన్యాయాన్ని, దోపిడీని ప్రశ్నించే ధైర్యాన్ని ప్రదర్శించారు. అప్పటి సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో అణగారిన వర్గాల ప్రజలకు అండగా నిలిచి, వారిని సంఘటితం చేసి పోరాటానికి నడిపించారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన తన సహచరులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని పలు కోటలను స్వాధీనం చేసుకున్నట్లు చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి. ఖిలాషాపూర్ కేంద్రంగా తన పరిపాలనను విస్తరించారు.పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడిగా కాకుండా బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు. ఆధిపత్య పాలనకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన చొరవ నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తోంది. అందుకే ఆయనను తెలంగాణ చరిత్రలో తొలి బహుజన రాజుల్లో ఒకరిగా పలువురు చరిత్రకారులు, సామాజిక ఉద్యమకారులు గుర్తిస్తున్నారు. పాపన్న జీవిత చరిత్రలోని మరో విశేషం ఆయనతో కలిసి వివిధ వృత్తులు, సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు పోరాడటం. సమాజంలోని అణగారిన వర్గాలను ఏకం చేసి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన ఆయన ధైర్యం నేటికీ ప్రజలను ఆకట్టుకుంటోంది. ప్రతి సంవత్సరం ఆగస్టు 18న పాపన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2026లో 376వ జయంతి సందర్భంగా కూడా ఆయన చరిత్రను భావితరాలకు పరిచయం చేయాలని పలువురు పిలుపునిస్తున్నారు.పాపన్న చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, సమానత్వ భావనలను నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి. చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోవడానికి కారణం ఇదే. ఈ కార్యక్రమంలో అమ్మాయి పల్లి గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## "మాట ఇస్తే మరిచిపోడు.. గడువు పెడితే దాటనివ్వడు..

### ఇదే భాస్కర్ నాయక్ నైజం

- **48 గంటల గడువు పూర్తికాకముందే రోడ్డు మరమ్మతులు..**
- **విమర్శకుల ప్రశంసలు**



**మిడ్జిల్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** నచికేతన్ తపోవనంలో ఇటీవల నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన భాస్కర్ నాయక్‌కు స్థానికులు రోడ్డు సమస్యను వివరించారు. తపోవనం పరిసరాల్లో రహదారి దెబ్బతినడంతో ప్రజలు, విద్యార్థులు, సందర్శకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.సమస్యను పరిశీలించిన భాస్కర్ నాయక్ స్పందిస్తూ "48 గంటల్లో రోడ్డు మరమ్మతులు చేయిస్తాను" అని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి గడువు పూర్తికాకముందే రోడ్డు మరమ్మతులు చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.సాధారణంగా హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో ఆలస్యం జరుగుతుందనే విమర్శలు ఉన్న నేపథ్యంలో, ఇచ్చిన గడువులోనే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం భాస్కర్ నాయక్‌పై ప్రత్యేక దృష్టిని ఆకర్షించింది. మాటకు విలువనిస్తూ హామీని ఆచరణలో చూపించడంపై ఆయనను పలువురు అభినందించారు."మాట ఇవ్వడం గొప్ప విషయం కాదు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే అసలైన నాయకత్వానికి నిదర్శనం" అన్న అభిప్రాయాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజల సమస్యలను విని, వాటికి వెంటనే స్పందించి పరిష్కారం చూపాలనే విధానం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుందని పలువురు పేర్కొన్నారు.ఇచ్చిన మాటను గడువుకు ముందే నిలబెట్టుకోవడం ద్వారా భాస్కర్ నాయక్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటన ప్రస్తుతం నచికేతన్ తపోవనం పరిసరాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ధర్పల్లి మండల కేంద్రంలో సర్దార్ పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు



**నిజామాబాద్ రూరల్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** ఈ సందర్భంగా స్వతంత్ర పోరాటంలో సర్దార్ పాపన్న గౌడ్ కీలక పాత్ర పోషించాలని ఈరోజు ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నిమ్మల ప్రవీణ్ గౌడ్, సాగర్, నిమ్మల చిన్న గంగాధర్, నరేందర్, జలంధర్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, మైలారం గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రాజెక్టు రామడుగులో సర్దార్ పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు**

ధర్పల్లి మండలంలోని రామడుగు ప్రాజెక్టు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన సేవలను, ధైర్య సాహసాలను నివాళులర్పించిన వారు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో రామడుగు గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, సదానంద్ గౌడ్, దినేష్ గౌడ్, జయ గౌడ్, మురళి గౌడ్, గౌడ కులస్తులు మరియు స్థానిక యువకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి

**- తహసీల్దార్‌కు భారాస వినతి పత్రం**



**నిజామాబాద్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** రాష్ట్రంలోని పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ భారాస నాయకులు తహసీల్దార్ టీ. శాంత గారికి మెమోరాండం సమర్పించారు.బాజిరెడ్డి గోవర్ధన్, బాజిరెడ్డి జగన్ ల ఆదేశాల మేరకు, మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ ఆధ్వర్యంలో భారాస నాయకులు మరియు కార్యకర్తలు ఈ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పెళ్లిళ్ల కోసం కేసీఆర్ హయాంలో ప్రారంభించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను నిలిపివేసేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఒకవేళ ఈ పథకాలను రద్దు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహమ్మద్ నజీర్, అబ్దుల్ మజీద్, రేకులపల్లి కరుణాకర్ రెడ్డి, బద్ధం గంగారెడ్డి, రామాడ్డు సర్పంచ్ రమేష్ గౌడ్, భూమేష్, బాలు, కోటాలా గంగారెడ్డి, అవుసుల రాము, సురేందర్ రెడ్డి, తోపారం మోహన్, మోహన్, శంకర్ నాయక్, మోసిన్ తో పాటు పలువురు భారాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌతమ్‌పూర్‌లో బీఎల్ఓలకు ఘన సన్మానం..

**- ఓటర్ల సవరణ కార్యక్రమం విజయవంతంలో బీఎల్ఓల సేవలు అభినందనీయం**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** చుంచుపల్లి మండలం గౌతమ్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఓటు హక్కు నమోదు అధికారులు (బీఎల్ఓలు) పద్మ, ఈశ్వరి, శివలీల, మస్తాన్‌లను ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎన్నికల సంఘం నిర్వహించిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా బాధ్యతాయుతంగా పూర్తి చేసినందుకు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సపావత్ కళ్యాణి, ఉపసర్పంచ్ గంగారం, పంచాయతీ కార్యదర్శి షర్మిల బీఎల్ఓలకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శులను బీఎల్ఓలు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కళ్యాణి, ఇతర ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఓల సేవలు కీలకమని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అర్హులైన పౌరులందరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా బీఎల్ఓలు నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో ఓటర్ల సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎర్ర ప్రియాంక, శిల్ప, కేత రాధ, ఈశ్లావత్ కాంతమ్మ, సపావత్ సురేష్, గ్రామ పెద్ద సొప్పరి క్రాంతి, ఆరోగ్య కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- **రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి.**
- **2వ పీఆర్సీ లో గుర్తింపు కల్పించాలని డిమాండ్.**





**ఏన్కూర్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, 2వ పీఆర్సీ లో గుర్తింపు కల్పించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ఏన్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ కి పంచాయతీ కార్మికులు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 18, 19 తేదీల్లో ఎంపీడీవో కార్యాలయాల వద్ద చేపట్టనున్న దీక్షల్లో భాగంగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు కార్మికులు తెలిపారు. రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో సుమారు 53 వేల మంది ఉద్యోగులు, కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకపోవడం ఆందోళనకరమన్నారు. ఏళ్ల తరబడి సేవలందిస్తున్నప్పటికీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించడం లేదని, కనీస వేతనాలు, పీఎఫ్, ఈ ఎస్ ఐ, ప్రమాద బీమా వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందడం లేదని వినతిపత్రం లో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు.

**రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి**

పంచాయతీ సిబ్బంది అందరినీ 2వ పీఆర్సీ పరిధిలో గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు గా నిర్ణయించాలని కార్మికులు డిమాండ్ చేశారు. జీవో నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల బ్యాంకు ఖాతాల్లో ప్రతినెలా నేరుగా వేతనాలు జమ చేసే విధానం అమలు చేయాలని కోరారు. వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన లేదా మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్‌లో ఇప్పటి వరకు నమోదు కాని కార్మికుల పేర్లను వెంటనే నమోదు చేసి వారికి అన్ని ప్రయోజనాలు వర్తింపజేయాలని కోరారు.

**అక్రమ తొలగింపులు అరికట్టాలి**

గ్రామ పంచాయతీల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న సిబ్బందిని అక్రమంగా విధు ల నుంచి తొలగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా సిబ్బందిని తొలగించే వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విధుల్లో ఉండగా కార్మికుడు మరణిస్తే దహన సంస్కారాల కోసం కుటుంబానికి కనీసం రూ.30 వేల తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు లేదా ప్రభుత్వ గృహ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఆగస్టు 18, 19 తేదీల్లో చేపట్టే దీక్షల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని కార్మికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు పూదూరి గాంధీ, కార్యదర్శి బిక్షమయ్య, ఉపాధ్యక్షులు అజ్మీర్ కిషన్, మేడి రాములు, పూర్ణ కంటి కోటి, కాటయ్య, కిరణ్, రవి రామ్ సింగ్, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రమేష్, సైదులు, నాగేశ్వరరావు, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## లకారం ట్యాంక్‌బండ్‌లో పారిశుధ్య, గ్రీనరీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి

**- లకారం ట్యాంక్‌బండ్‌ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్**







**ఖమ్మం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగు పరిచే చర్యల్లో భాగంగా మున్సిపల్ కమిషనర్ మంగళవారం ఉదయం లకారం ట్యాంక్‌బండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్ పరిసరాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి, పారిశుద్ధ్య పనుల నిర్వహణ ఏ విధంగా జరుగుతుందనే అంశాల ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్యాంక్‌బండ్ పరిసరాల్లో పరిశుభ్రతతో పాటు గ్రీనరీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డివైడర్లలోని మొక్కల పరిస్థితిని పరిశీలించి, మొక్కలకు ప్రతిరోజూ నీరు అందుతున్నదా, డ్రిప్ పైప్‌లైన్లు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు. వర్షాలు కురిసిన సమయంలో వాకింగ్ ట్రాక్‌పై ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట మొక్కలు నాటి గ్రీనరీని మరింత అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ట్యాంక్‌బండ్‌లోని ఫుడ్ స్టాళ్ల పరిసరాల్లో చెత్తను బయట వేస్తున్న విషయాన్ని గమనించిన కమిషనర్ చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ఫుడ్ స్టాల్ వద్ద డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్లలోని చెత్తను ప్రతిరోజూ తొలగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ట్యాంక్‌బండ్ పరిసరాల్లో ఎక్కడా చెత్తాచెదారం కనిపించకుండా నిరంతరం పారిశుధ్య పనులు నిర్వహించాలని తెలిపారు. అలాగే పార్కు ప్రాంతాల్లో ఏమైనా చిన్నచిన్న మరమ్మతులు అవసరమైతే వాటిని తక్షణమే చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక ని ఆదేశించారు.

## విగ్రహావిష్కరణకు తరలి వెళ్లిన గౌడ సంఘం నాయకులు

**- పేట నెంబర్ 1. సొసైటీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ గౌడ్**

**సంగారెడ్డి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** సదాశివపేట నెంబర్ 1.సొసైటీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాదు ట్యాంక్ బండ్ వద్ద జరగనున్న శ్రీశ్రీశ్రీ బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కారానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరానికి సదాశివపేట మరియు చుట్టుప్రక్కల గ్రామాల గౌడ సంఘానికి చెందిన నాయకులు వెళ్లడం జరుగుతుందని, పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ చేయడం పట్ల గౌడ సంఘానికి అతి పెద్ద పండగ లాంటిది అన్నారు. బహుజన రాజాధికారానికై పోరాటం చేసిన యోధుడు, భూస్వాముల ఆగడాలను ఎదిరించిన వీరుడు, మొగల్ ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడని, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కృషిచేసిన కృషివలుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట నెంబర్ వన్ సొసైటీ ఉపాధ్యక్షులు పెద్ద నరసింహులు గౌడ్, సభ్యులు శంకరపల్లి శ్రీనివాస్ గౌడ్, మద్దికుంట మల్లేశం గౌడ్, కొవ్వూరి భూపాల్ గౌడ్, నల్ల కాశి గౌడ్, అనంతసాగర్ సొసైటీ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, సభ్యులు భూపాల్ గౌడ్, లచ్చ గౌడ్, శంకరయ్య గౌడ్, కృష్ణ గౌడ్, రాజమౌళి గౌడ్, కంబాలపల్లి సొసైటీ అధ్యక్షులు అశోక్ గౌడ్, సభ్యులు ప్రభు గౌడ్ విగ్రహావిష్కరానికి భారీ సంఖ్యలో గౌడ సంఘం సభ్యులు తరలి వెళ్లారు.



# ప్రగతి మైదానం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి...

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని నిరుద్యోగ యువత తరఫున మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్, ఎస్ఎస్‌సీ జీడీ, అగ్నివీర్, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ, అస్సాం రైఫిల్స్ తదితర యూనిఫాం సర్వీసుల ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వందలాది మంది అభ్యర్థులకు ప్రగతి మైదానం ప్రధాన శిక్షణా వేదికగా ఉందని పేర్కొన్నారు. మైదానంలోని 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్, 1,600 మీటర్ల ప్రాక్టీస్ ట్రాక్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ ప్రాంతాలు పూర్తిగా దెబ్బతిని వినియోగానికి అనువుగా లేకుండా పోయాయని తెలిపారు. సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.భారీ వాహనాలు మైదానంలోకి తరచూ ప్రవేశించడం వల్ల ట్రాక్ మరింత దెబ్బతింటోందని, మద్యం సీసాలు, పగిలిన గాజు ముక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలు తదితర చెత్తను మైదానంలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొదలు పెరిగిపోవడంతోపాటు చెత్త పేరుకుపోవడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొందని, పాములు, ఇతర విషపూరిత జీవుల సంచారం పెరిగి అభ్యర్థుల భద్రతకు ముప్పుగా మారిందని తెలిపారు.దెబ్బతిన్న ట్రాక్, ప్రమాదకర పరిస్థితుల కారణంగా ఇప్పటికే పలువురు అభ్యర్థులు శిక్షణ సమయంలో గాయపడ్డారని, దీంతో వారి ఉద్యోగ సాధనకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు.కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉన్న ఏకైక చవకైన శిక్షణా మైదానం ప్రగతి మైదానమేనని, దీనిని ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడం కేవలం మౌలిక వసతుల కల్పన మాత్రమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత భవిష్యత్తులో పెట్టుబడి అని వారు పేర్కొన్నారు.




**తమ డిమాండ్లు:**

- 400 మీటర్ల, 1,600 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌లను పునరుద్ధరించి అభివృద్ధి చేయాలి.
- ప్రమాణాలకు అనుగుణంగా లాంగ్‌జంప్, షాట్‌పుట్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలి.
- చెత్త, మద్యం సీసాలు, పగిలిన గాజు ముక్కలు, పొదలు తదితర ప్రమాదకర వ్యర్థాలను పూర్తిగా తొలగించి పరిశుభ్రతను పాటించాలి.
- భారీ వాహనాలు మైదానంలోకి ప్రవేశించకుండా శాశ్వత అడ్డుకట్టలు లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.
- మైదానానికి నిరంతర నిర్వహణ, పారిశుద్ధ్యం, భద్రత కల్పించాలి.

ఈ సమస్యను అత్యవసర ప్రజా సమస్యగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ యువత ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. అధికారులు సత్వరమే స్పందిస్తే వందలాది మంది యువతకు ప్రయోజనం చేకూరడంతోపాటు శిక్షణ సమయంలో జరుగుతున్న ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

# ఐకమత్యానికి ప్రతీకగా కొమ్ము అనుబంధ కుటుంబాల సంక్షేమ పరపతి సంఘం తొలి ఆత్మీయ సమ్మేళనం

- **సేవా స్ఫూర్తి.. స్నేహబంధం.. ఐకమత్యమే లక్ష్యంగా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**
- **మామిడి తోటలో ఆత్మీయంగా సాగిన కుటుంబాల సమ్మేళనం**
- **ముఖ్యఅతిథిగా జలగం వీరస్వామి**



**కేసముద్రం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల మధ్య స్నేహం, ఆత్మీయత, ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలిచే లక్ష్యంతో కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ పరపతి సంఘం తొలి ఆత్మీయ సమ్మేళనం మామిడి తోటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కుటుంబాల మధ్య పరస్పర సహకారం, ఆప్యాయత, సేవాభావం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కుటుంబాల్లో ఎవరికి ఏ సమస్య వచ్చినా అందరూ ఒక కుటుంబంలా అండగా నిలవాలని, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా సమాజ సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని పలువురు సూచించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త, మహబూబాబాద్ జిల్లా మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి హాజరై సుదీర్ఘమైన, సందేశాత్మక ఉపన్యాసాన్ని అందించారు.ఈ సందర్భంగా జలగం వీరస్వామి మాట్లాడుతూ, ఒక కుటుంబం బలంగా ఉంటే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, అనేక కుటుంబాలు ఐక్యంగా ముందుకు సాగితే బలమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. మన మధ్య ఉన్న చిన్నచిన్న భేదాలను పక్కనపెట్టి "సేవ, స్నేహం, ఐకమత్యం" అనే మూడు సూత్రాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సమాజంలోని పేద, బలహీన కుటుంబాలకు అండగా నిలవడం, విద్యార్థులను ప్రోత్సహించడం, యువతకు మార్గనిర్దేశం చేయడం, మహిళలకు గౌరవం మరియు సముచిత స్థానం కల్పించడం, అవసరమైన వారికి ఆపదలో సహాయం చేయడం వంటి కార్యక్రమాలను సంఘం చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. సంఘం కేవలం ఒక సంస్థగా కాకుండా ప్రతి కుటుంబానికి ఆత్మీయ బంధువుగా, ప్రతి సమస్యకు అండగా నిలిచే సేవా వేదికగా ఎదగాలని సూచించారు.

**ఐకమత్యానికి వేదికగా సమ్మేళనం**

ఈ ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్, మాజీ ఎంపీటీసీ కొమ్ము రాహుల్, కొమ్ము వెంకన్న, కొమ్ము యాకయ్య, కొమ్ము ఊశయ్య గారి సంజీవ, కొమ్ము నరసయ్య గారి సంజీవ తదితరులు హాజరయ్యారు. వీరితో పాటు కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల పెద్దలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్ మాట్లాడుతూ, కొమ్ము మరియు అనుబంధ కుటుంబాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేసేలా ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. కుటుంబాల మధ్య స్నేహం, ఆత్మీయత, పరస్పర సహకారం పెంపొందించడంతో పాటు సమాజంలోని అవసరమైన వారికి అండగా నిలిచే విధంగా సంఘం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నూతన కమిటీ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండాలని సూచించారు. సంఘం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది ఐకమత్యానికి, సేవా స్ఫూర్తికి ఆదర్శంగా నిలవాలని రాహుల్ ఆకాంక్షించారు. సమ్మేళనంలో కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ సంఘానికి నూతన కమిటీని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రసిడెంట్ గా కొమ్ము శ్రవణ్ కుమార్వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెండెల లక్ష్మణ్ప్రధాన కార్యదర్శి గా పందుల సారయ్యప్రచార కార్యదర్శి గా పెండెల రవికుమార్కోశాధికారులు గా కొమ్ము ముత్తయ్య గారి సంజీవ, పందుల వేణు మాధవ్ ఎన్నిక కాగా..కార్యవర్గ సభ్యులుగా..కడారి నాగయ్య, ఒడ్డూరి వెంకన్న, పందుల శ్రీను, కొమ్ము సునీల్, కొమ్ము రామకృష్ణ, కొమ్ము నిఖిల్, మామిళ్ల ప్రేమ్ కుమార్, కొమ్ము అబ్రహం గారి రవి, పట్ల నవీన్, గుడెల్లి దిలీప్, కొమ్ము నరేష్, కొమ్ము మురళి ఎన్నికయ్యారు.

సంఘం నూతన కమిటీకి మార్గనిర్దేశం చేసేందుకు ప్రముఖ విద్యావేత్త, విశ్రాంత ఉపాధ్యాయులు కొమ్ము డేవిడ్, కొమ్ము నరసయ్య గారి సంజీవ, కొమ్ము సత్యం, కొమ్ము వీరాస్వామి, కొమ్ము ఎల్లయ్య గారి యాకయ్య, పందుల సంజీవ, తెలుగు పండిట్ జలగం వీరస్వామి, గుండెపాక యాకయ్య, బండ ఆశయ్య, కొమ్ము యాకయ్య గారి వెంకన్న, కొమ్ము ఉషయ్య గారి సంజీవ, ఇమ్మడి వీరభద్రం, దాసరి నాగయ్య, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, మెరుగు ఉపేందర్, కొమ్ము క్రిష్టఫర్ తదితరులను ముఖ్య సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటామని తెలిపారు. సంఘం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక సహకారం, యువత అభివృద్ధి, మహిళా సాధికారత, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.అందరి అండతో సంఘాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాం: అధ్యక్షుడు శ్రవణ్ కుమార్నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు కొమ్ము శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, తమపై ఉంచిన బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తున్నామని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రతి కుటుంబానికి చేరువగా ఉండేలా పనిచేస్తామని అన్నారు.విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, యువతకు మార్గనిర్దేశం, మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. అవసరమైన ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని హామీ ఇచ్చారు."మనమంతా ఒక్కటిగా ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చు.. మన ఐకమత్యమే మన బలం.. మన సేవే మన గుర్తింపు" అనే స్ఫూర్తితో సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ సంఘం తొలి ఆత్మీయ సమ్మేళనం కుటుంబాల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్ తరాలకు ఐకమత్యం, మానవత్వం, సేవా స్ఫూర్తికి ఆదర్శంగా నిలిచేలా ఘనంగా ముగిసిన కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి పందుల సారయ్య వందన సమర్పణ గావించారు.

# సర్దార్ పాపన్నగౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్దాం

- **ఆయన పోరాటం చరిత్రలో నిలిచేలా కాంగ్రెస్ సర్కార్ కృషి**
- **ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటు చేస్తాం**
- **తాటిచెట్లు నరికితే ఉపేక్షించాల్సిన అవసరంలేదు**
- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**
- **సర్దార్ పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** తన జనం కోసం మొఘల్ చక్రవర్తులను సైతం ఎదురించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకుసాగాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా, చెరువుకట్టపై సర్దార్ విగ్రహానికి పూలమాల వేసి, ఘననివాళి అర్పించారు. పోరాటయోధుడి ధైర్యసాహసం, త్యాగాలను గుర్తుచేసుకున్న ఆయన... పాపన్న పోరాటం చరిత్ర మరువదన్నారు. తెలంగాణ గడ్డ నుంచి మొఘల్ పాలకులపై పోరాడిన పాపన్నగౌడ్ ధీరత్వం ఎప్పటికీ నిలిచిపోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పిన ఎమ్మెల్యే.ఇందులో భాగంగానే ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కులవృత్తుల పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్న మల్‌రెడ్డి రంగారెడ్డి... తాటిచెట్లను నరికే వారి పాలిట మరో పాపన్నగౌడ్‌గా మారాలని పిలుపునిచ్చారు. ఇందుకు తన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజానేత ధర్మభిక్షం విగ్రహాన్ని ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**- ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాయిని నవీన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** యాచారం మండలం కేంద్రంలో గ్రామంలో,గడ్డ మల్లయ్యగూగడెం,గున్ గల్,ధర్మన్నగూడ,చిన్నతుండ్ల,గ్రామంలోని ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ పాఠశాల బ్యాగులు ఘనంగా పంపిణీ చేసిన మన జననేత ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాయిని నవీన్ రెడ్డి, అలాగే అనునిత్యం ప్రజల కోసం ఆలోచించే నాయకురాలు ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ నాయిని లహరి నవీన్ రెడ్డి ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఎల్లవేళలా తోడుంటానని అండగా నిలవడం జరిగింది,ఇంకా ముందు ముందు ఎన్నో కార్యక్రమం చేస్తామని తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో,వివిధ గ్రామ సర్పంచులు,వివిధ గ్రామ ఉప సర్పంచ్లు,వివిధ గ్రామాల వార్డు సభ్యులు,ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు వంకాయల నారాయణ రెడ్డి ప్రోత్సాహం

**షాద్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులు**



**కేశంపేట, ఆగస్టు 18, నేటి శుభోదయ :** షాద్నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి తన మాతృమూర్తి కీ.శే. వంకాయల తిరుమలమ్మ జ్ఞాపకార్థంగా షాద్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో మొదటి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి రూ.3,000, రెండో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి రూ.2,000 చొప్పున నగదు బహుమతులు అందజేస్తున్నారు.ఈ సందర్భంగా కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వట్టెల జంగయ్య కుమార్తె స్పందన పదో తరగతిలో మొదటి ఉత్తీర్ణత సాధించడంతో రూ.3,000 ప్రైజ్‌మనీ అందుకుంది. అలాగే వట్టెల పరమేశ్వరి కుమార్తె భావన రెండో ఉత్తీర్ణత సాధించడంతో రూ.2,000 నగదు బహుమతి అందుకుంది. ఈ నగదు బహుమతులను వంకాయల నారాయణ రెడ్డి విద్యార్థులకు అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని విద్యలో రాణించాలని సూచించారు. యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

## ప్రజలను విష జ్వరాల నుండి కాపాడాలి



**సంగారెడ్డి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ.కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి కుమార్. మాట్లాడుతూ... అధిక వర్షాలకు తోడు దోమల బెడదతో ప్రజలకు విష జ్వరాలు సోకుతున్నా యనీ ప్రజలను కాపాడే బాధ్యత ప్రభుత్వాన్నిదని అన్నారు.అనేక చోట్ల పారిశుద్ధ్య లోపం వలన దోమలు, ఈగలు పెరగడం ప్రజలను కుట్టడం వలన విష జ్వరాలు ప్రభలుతున్నాయనీ అన్నారు. విష జ్వరాల వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో సరైన డాక్టర్లను,నర్సులను 24 గంటలు అందుబాటులో ఉంచి,రక్త పరీక్ష కేంద్రాలను,మందులను సరిపడ ఉంచాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు.అవసరమైనటువంటి చోట మెడికల్ క్యాంపులను నిర్వహించి విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**కూకట్‌పల్లి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి తూర్పు కమాన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్) ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గొట్టిముక్కల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన వీరత్వం, పోరాట స్ఫూర్తి, ప్రజాసేవా భావం నేటి తరాలకు ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, మేకల రమేష్, గూడెపు నాగరాజు, కృష్ణవేణి, జ్యోతి, నర్సింగ్ గౌడ్, చెదురువల్లి శ్రీనివాస్ గౌడ్, అనిల్, శివ రామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరు మండల ఇంచార్జి ఎంపీఓగా షేక్ ఖాదర్‌మీయా



**ఏన్కూర్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం దుబ్బపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 150 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దానిలో చిన్నతరహా పరిశ్రమ ఏర్పాటు చేయాలని దుబ్బపల్లి సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి – నరేష్ రావు పేర్కొన్నారు. చిన్నతరహా పరిశ్రమల వల్ల గ్రామంలోని యువతకు, ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె సోమవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజవాణిలో నోడల్ అధికారి గా వ్యవహరించిన ఎంపీడీఓ కే శ్రీజ రెడ్డి కు వినతి పత్రం సమర్పించారు. అదే విదంగా గ్రామంలో 50 ఏండ్లుగా ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్న వారికీ పట్టాలు ఇవ్వాలని అధికారులను కోరారు.

## కే యం డి సి లో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం



**ఖమ్మం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** ఖమ్మంలో గల స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల కాళోజి నారాయణరావు సెమినార్ హాల్ నందు ప్రథమ సంవత్సర కామర్స్ ఆర్ట్స్, బిబిఏ, బిసిఏ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ రావులపాటి.సీతారాం (కాళోజీ, దేవులపల్లి అవార్డు గ్రహీత) విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ స్థాయిలో చదువుతోపాటు మంచి నడవడిక, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని అందుకు విద్యార్థులు పాటించవలసిన వాటిని వివరించారు విద్యార్థులు చదువుని నిర్లక్ష్యం చేయొద్దని ఇప్పటినుంచే ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. కళాశాల సెక్రెటరీ కరెస్పాండెంట్ కోట అప్పిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై అధ్యాపకులు చెప్పే పాఠాలను సరిగ్గా విని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె.వి.రమణారావు మాట్లాడుతూ కళాశాల గురించి, అటానమస్ వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై కళాశాల నియమాలను పాటిస్తూ అధ్యాపకులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని తద్వారా సమాజానికి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం అవ్వాలో వాటి గురించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ ఆంజనేయులు, కామర్స్ విభాగాధిపతి పర్వేజ్, బి.ఏ విభాగాధిపతి వెంకటేశ్వర్లు, ఆంగ్ల విభాగాధిపతి ఆర్. పాపారావు కంప్యూటర్స్ విభాగాధిపతి మురళీకృష్ణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్. ఎం. రంగారావు, అడిషనల్ కంట్రోలర్స్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పి. పద్మావతి, ఎస్.నరేష్ కుమార్, ఐ క్యు ఎ సి కో–ఆర్డినేటర్ అజయ్ కుమార్ చైతన్య, ఎన్ ఎస్ ఎస్ మరియు ఎన్ సి సి ప్రోగ్రాం ఆఫీసర్లు లక్ష్మణ్, వంశీ ప్రియ, రాజశేఖర్ కామర్స్ అధ్యాపకులు, ఆర్ట్స్, అధ్యాపకులు, తెలుగు విభాగ అధ్యాపకులు, ఆంగ్ల విభాగ అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం న్యూ బస్సు స్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన టీజీఎస్ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ సోలోమన్



**ఖమ్మం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కరీంనగర్ జోన్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ మంగళవారం ఖమ్మం కొత్త బస్సు స్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కొత్త బస్టాండ్ కాన్ఫరెన్స్ హాల్ నందు డాక్టర్ గిరి నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పరచిన రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది రక్త దానం చేసారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం డిపో మేనేజర్ శివ ప్రసాద్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్





**ఖమ్మం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బీ. జానయ్య, నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, కత్తి నెహ్రూ గౌడ్, పోలంపల్లి నాగరాజు గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, గజ్జెల్లి వెంకన్న, నూతి సత్యనారాయణ గౌడ్, వూడుగు శ్రీనివాస్ గౌడ్, బొలిగాని శ్రీనివాస్ గౌడ్, బిచ్చాల తిరుమలరావుగౌడ్, మారగాని సుదర్శన్ గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్, మూడు ముంతల గంగరాజు గౌడ్, కొమిలి శ్రీనివాస్ గౌడ్, జి. శ్రీనివాసరావు, మార్కం లింగయ్య గౌడ్, దాసరి శ్రీరాములు గౌడ్, అల్లిక అంజయ్య, పగడాల నాగరాజు, గుడిద శ్రీనివాస్, వట్టికూటి ఉమాదేవి, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, రుద్ర ప్రదీప్, మొక్క శేఖర్ గౌడ్, బిసి కుల సంఘ నాయకులు, వెనుకబడిన తరగతుల కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బుధవారం | హైదరాబాద్
19 - 08 - 2026
www.netisubhodaya.com
నేటి శుభోదయ



## ఎమ్మెల్యే కసిరెడ్డి మార్క్ స్పందన..
## వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక బస్సు



**తలకొండపల్లి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సుదీర్ఘ బస్సు రవాణా సౌకర్యం ఎట్టకేలకు పరిష్కారమైంది. స్థానిక కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ఈ రూట్‌లో నూతన బస్సు సర్వీసు ప్రారంభమైంది.వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలలకు పరిసర గ్రామాల నుండి వచ్చే విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే.. కల్వకుర్తి డిపో మేనేజర్ (డీఎం) శాలినితో మాట్లాడి సమస్యను వివరించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బంది కలగకుండా బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు నూతన బస్సు సర్వీసును అందుబాటులోకి తెచ్చారు. ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 8:00 గంటలకు మిడ్జిల్ నుండి బయలుదేరి..వాడియల్, వేముల,మసుగుండ్లపల్లి, చెన్నంపల్లి,వెంకటాపూర్, అంతారం గ్రామాల మీదుగా ఉదయం 9:00 గంటలకు వెల్జాల్ చేరుకుంటుంది.సకాలంలో పాఠశాలలకు చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించడంపై వెల్జాల్, పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వానరాశి రాములమ్మ, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, నాయకులు ఏ. అంజయ్య గౌడ్,ఎం.అంబాజీ,పి.అశోక్ బాబు, ముజీబ్ రెహమాన్, బి.నర్సింలు, అజీజ్, ఏ. వెంకట్ రెడ్డి, వి. వెంకటేష్, సిహెచ్.విష్ణువర్ధన్ యాదవ్ పాల్గొన్నారు.ఎండి ఆరిఫ్, టి. కృష్ణయ్య గౌడ్, ఎస్. వి. రాజు, పులిజాల విష్ణు, ఏ. శ్రీనివాస్ గౌడ్, ఏ. శ్రీశైలం గౌడ్, గడ్డం విజయ్ యాదవ్, ఏ. ప్రసాద్ గౌడ్, టి. రాఘవేందర్ గౌడ్, ఎం. మోహన్ లాల్, వి. శాయి, దుబ్బ గణేష్, వార్డు సభ్యులు దూళ్ల శ్రీశైలం,సుభహాన్, లకుమల్ల చెన్నకేశవులు, పి. సుల్తాన్ ఆఫ్తాబ్, కె. యాదగిరి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, బస్సు డ్రైవర్, కండక్టర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం..



**మల్కాజ్‌గిరి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నేరెడ్‌మెట్ చౌరస్తా, మల్కాజ్‌గిరిలోని యాదవ్‌నగర్‌లో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, ప్రజల కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం నాయకులు నరసింహ గౌడ్, సదానందం గౌడ్, జె.కె. సాయి గౌడ్, సుమన్ గౌడ్, అనిల్ కిషోర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, బలరాజ్ గౌడ్, నరహరి గౌడ్, కృష్ణ గౌడ్‌తో పాటు మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, శిరీష, జితేందర్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడ్చల్ అర్బన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా ధనలక్ష్మి



**నేరెడ్ మెట్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సీనియర్ నాయకురాలు ఎస్. ధనలక్ష్మి నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు ఆదేశాల మేరకు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ధనలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేస్తానన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రజల్లో ఉంటూ పోరాడుతానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడపకూ తీసుకెళ్లి మేడ్చల్ అర్బన్ జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ధనలక్ష్మి నియామకంపై పార్టీ నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## వృద్ధురాలు బొజ్జమ్మ కు అండగా గౌడ సంఘం నాయకులు మద్దతు

### - 12వ రోజు బొజ్జమ్మ భూమి కోసం దీక్ష

**తలకొండపల్లి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** అక్రమంగా భూమి పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని,బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు.వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ బొజ్జమ్మ (భర్త వెంకటయ్య) తమ వారసుల భవిష్యత్తు కోసం ఎలాంటి స్వార్థం లేకుండా శేఖర్ గౌడ్, రవి గౌడ్‌లకు సాగు నిమిత్తం పొలాన్ని అప్పగించారు.కొందరు వ్యక్తులు అక్రమ మార్గాల్లో ఈ భూమిని తమ పేరిట పట్టా చేయించుకున్నారని ఆమె ఆరోపించారు.ప్రస్తుతం ఈ భూమి అసలు బాధితుల పేరిట లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నామని,తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని తమ భూమిని తమకు ఇప్పించాలని,బాధితుల పేరిట పట్టా నమోదు చేయాలని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు.భూ బాధితురాలు బొజ్జమ్మకు వెల్జాల్ గ్రామ ప్రజలు,యువకులు,పెద్దలు పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు తిరుమణి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..అక్రమంగా పట్టా చేసిన భూమిని వెంటనే రద్దు చేసి,బాధితుల పేరిట నమోదు చేయాలని డిమాండ్ చేశారు.న్యాయం జరిగే వరకు వెనకడుగు వేసేది లేదని,నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో గ్రామంలో ఎవరికి ఇలాంటి అన్యాయం జరిగినా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామ ప్రజలంతా న్యాయం వైపు నిలబడి బాధితులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఉన్నతాధికారులు విచారణ జరపాలి:ఈ భూ వ్యవహారంపై రెవెన్యూ (ఎమ్మార్వో), పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి



సమగ్ర విచారణ జరపాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు."న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు" అంటూ గ్రామ ప్రజలు ముక్తకంఠంతో నినదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, తిరుమణి కృష్ణయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, యుగేందర్ గౌడ్, లచ్చయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, లింగం యాదవ్, సుధాకర్ ముదిరాజ్, యువజన సంఘం అధ్యక్షుడు సుల్తాన్ టిఆర్ఎస్ రాష్ట్ర రక్షణ సేన తలకొండపల్లి మండల అధ్యక్షుడు వద్దే సాయి,సుల్తాన్,రవి గౌడ్, అఖిల్ గౌడ్,అయిల్ రవి,తదితరులు పాల్గొన్నారు

## మణుగూరు ఏటీసీ విద్యార్థుల ఆవిష్కరణలు అభినందనీయం

### - మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** మణుగూరు ప్రభుత్వ ఐటీఐ–అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలు అభినందనీయమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మణుగూరులో నిర్వహించిన విద్యార్థుల ఆవిష్కరణల అభినందన సభలో మంత్రి పాల్గొని విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను పరిశీలించారు.పార్థసారథి, స్ఫూర్తి రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను మరింత అభివృద్ధి చేసి కమర్షియల్ వెహికల్స్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సాంకేతిక, ఆర్థిక సహకారం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని 119 ఏటీసీల విద్యార్థుల మధ్య ఇన్నోవేషన్ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.టాటా సంస్థ ద్వారా మణుగూరు ఏటీసీలో శిక్షణ పొందుతున్న సుమారు 100 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జర్మనీ, జపాన్‌లో ఉద్యోగాల కోసం టామ్‌కామ్ ద్వారా విదేశీ భాషల్లో శిక్షణ అందిస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం రూ.90 కోట్లు కేటాయించిందన్నారు.మారుమూల గిరిజన ప్రాంతాల్లో యువత, యువ రైతుల కోసం ఆధునిక వ్యవసాయ కోర్సులు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మణుగూరులో ఐటీసీ సీఎస్ఆర్ నిధులతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు.ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు ఏటీసీ ద్వారా ఆధునిక సాంకేతిక విద్య అందడం ఎంతో ప్రయోజనకరమన్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ



స్థానిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తే విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.మణుగూరు ఏటీసీలో 244 మంది, ఐటీఐలో 168 మంది కలిపి మొత్తం 412 మంది శిక్షణ పొందుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఏటీసీ శిక్షణ పూర్తి చేసిన 50 మంది విద్యార్థులకు అభినందన పత్రాలు అందజేశారు. ఏజెన్సీ విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు.కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సీఎన్‌సీ వంటి ఆధునిక కోర్సులకు డిమాండ్ ఉందన్నారు. ఐటీఐ, ఏటీసీ విద్యార్థుల కోసం ప్రత్యేక జాబ్‌మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట, అధికారులు, ఏటీసీ ప్రిన్సిపాల్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు భవిష్యత్‌లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.మంగళవారం సింగరేణి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కారేపల్లి– రేలకాయపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ప్రవేశాలు, విద్యా ఫలితాలు, వారికి అందుతున్న భోజనం, వసతులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదుల్లోకి వెళ్లిన కలెక్టర్ బోధనా తీరును పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థులు ఏయే సబ్జెక్టుల్లో ఆసక్తి చూపుతున్నారు, వారి భవిష్యత్ లక్ష్యాలు ఏమిటి, ఉన్నత విద్యలో ఏ కోర్సులను ఎంచుకోవాలని భావిస్తున్నారు, భవిష్యత్‌లో ఏ రంగాల్లో స్థిరపడాలనుకుంటున్నారు అనే విషయాలను తెలుసుకున్నారు.పాఠశాలలోని లైబ్రరీ, మ్యూజిక్ రూమ్, ఆర్ట్స్ గ్యాలరీ, సైన్స్ ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. సైన్స్ ల్యాబ్‌లో విద్యార్థులు రూపొందించిన వివిధ ఆవిష్కరణలను తిలకించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు.ప్రస్తుతం పోటీ ప్రపంచంలో కేవలం విద్యార్హతలు మాత్రమే కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు వంటి నైపుణ్యాలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, వివిధ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

**- విద్యాధికారులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం**

అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యాలయ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల విద్యా ప్రగతి, మౌలిక వసతులు, సిబ్బంది, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్షించారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ఖమ్మం–చీమలపాడు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పాఠశాల భవనం ప్రహరీ గోడపై సోలార్ విద్యుత్ కంచె ఏర్పాటు చేయాలని, పాఠశాల ప్రాంగణంలో అదనపు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.



దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అంశాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

**- మౌళిక వసతుల అభివృద్ధికి చర్యలు**

పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు, విద్యా సదుపాయాలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, విద్యా సామగ్రి, ప్రయోగశాలలు, లైబ్రరీ, క్రీడా సదుపాయాలు, విద్యుత్, తాగునీరు తదితర వసతులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, పారిశుద్ధ్యం, నాణ్యమైన ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను అధికారులు, పాఠశాల సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.సుమారు 9.57 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిలోని ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకునేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించే దిశగా క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యానికి ప్రతీకగా కొమ్ము అనుబంధ కుటుంబాల సంక్షేమ పరపతి సంఘం తొలి ఆత్మీయ సమ్మేళనం

- సేవా స్ఫూర్తి.. స్నేహబంధం.. ఐకమత్యమే లక్ష్యంగా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- మామిడి తోటలో ఆత్మీయంగా సాగిన కుటుంబాల సమ్మేళనం
- ముఖ్యఅతిథిగా జలగం వీరస్వామి

**కేసముద్రం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల మధ్య స్నేహం, ఆత్మీయత, ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలిచే లక్ష్యంతో కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ పరపతి సంఘం తొలి ఆత్మీయ సమ్మేళనం మామిడి



తోటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కుటుంబాల మధ్య పరస్పర సహకారం, ఆప్యాయత, సేవాభావం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కుటుంబాల్లో ఎవరికి ఏ సమస్య వచ్చినా అందరూ ఒక కుటుంబంలా అండగా నిలవాలని, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా సమాజ సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని పలువురు సూచించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త, మహబూ



బాబాద్ జిల్లా మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి హాజరై సుదీర్ఘమైన, సందేశాత్మక ఉపన్యాసాన్ని అందించారు.ఈ సందర్భంగా జలగం వీరస్వామి మాట్లాడుతూ, ఒక కుటుంబం బలంగా ఉంటే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, అనేక కుటుంబాలు ఐక్యంగా ముందుకు సాగితే బలమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. మన మధ్య ఉన్న చిన్నచిన్న భేదాలను పక్కనపెట్టి “సేవ, స్నేహం, ఐకమత్యం” అనే మూడు సూత్రాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సమాజంలోని పేద, బలహీన కుటుంబాలకు అండగా నిలవడం, విద్యార్థులను ప్రోత్సహించడం, యువతకు మార్గనిర్దేశం చేయడం, మహిళలకు గౌరవం మరియు సముచిత స్థానం కల్పించడం, అవసరమైన వారికి ఆపదలో సహాయం చేయడం వంటి కార్యక్రమాలను సంఘం చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. సంఘం కేవలం ఒక సంస్థగా కాకుండా ప్రతి కుటుంబానికి ఆత్మీయ బంధువుగా, ప్రతి సమస్యకు అండగా నిలిచే సేవా వేదికగా ఎదగాలని సూచించారు.



### ఐకమత్యానికి వేదికగా సమ్మేళనం

ఈ ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్, మాజీ ఎంపీటీసీ కొమ్ము రాహుల్, కొమ్ము వెంకన్న, కొమ్ము యాకయ్య, కొమ్ము ఊశయ్య గారి సంజీవ, కొమ్ము నరసయ్య గారి సంజీవ తదితరులు హాజరయ్యారు. వీరితో పాటు కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల పెద్దలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్ మాట్లాడుతూ, కొమ్ము మరియు అనుబంధ కుటుంబాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేసేలా ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. కుటుంబాల మధ్య స్నేహం, ఆత్మీయత, పరస్పర సహకారం



పెంపొందించడంతో పాటు సమాజంలోని అవసరమైన వారికి అండగా నిలిచే విధంగా సంఘం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నూతన కమిటీ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండాలని సూచించారు. సంఘం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది ఐకమత్యానికి, సేవా స్ఫూర్తికి ఆదర్శంగా నిలవాలని రాహుల్ ఆకాంక్షించారు.సమ్మేళనంలో కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ సంఘానికి నూతన కమిటీని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రసిడెంట్ గా కొమ్ము శ్రవణ్ కుమార్వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెండెల లక్ష్మణ్రప్రధాన కార్యదర్శి గా పందుల సారయ్యప్రచార కార్యదర్శి గా పెండెల రవికుమార్కోశాధి



కారులు గా కొమ్ము ముత్తయ్య గారి సంజీవ, పందుల వేణు మాధవ్ ఎన్నిక కాగా..కార్యవర్గ సభ్యులుగా..కడారి నాగయ్య, ఒడ్డూరి వెంకన్న, పందుల శ్రీను, కొమ్ము సునీల్, కొమ్ము రామకృష్ణ, కొమ్ము నిఖిల్, మామిళ్ల ప్రేమ్ కుమార్, కొమ్ము అబ్రహం గారి రవి, పట్ల నవీన్, గుడెల్లి దిలీప్, కొమ్ము నరేష్, కొమ్ము మురళి ఎన్నికయ్యారు.

సంఘం నూతన కమిటీకి మార్గనిర్దేశం చేసేందుకు ప్రముఖ విద్యావేత్త, విశ్రాంత ఉపాధ్యాయులు కొమ్ము డేవిడ్, కొమ్ము నరసయ్య గారి సంజీవ, కొమ్ము సత్యం, కొమ్ము వీరాస్వామి, కొమ్ము ఎల్లయ్య గారి యాకయ్య, పందుల సంజీవ, తెలుగు పండిట్ జలగం వీరస్వామి, గుండెపాక



యాకయ్య, బండ ఆశయ్య, కొమ్ము యాకయ్య గారి వెంకన్న, కొమ్ము ఉషయ్య గారి సంజీవ, ఇమ్మడి వీరభద్రం, దాసరి నాగయ్య, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, మెరుగు ఉపేందర్, కొమ్ము క్రిష్టఫర్ తదితరులను ముఖ్య సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటామని తెలిపారు. సంఘం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక సహకారం, యువత అభివృద్ధి, మహిళా సాధికారత, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

### అందరి అండతో సంఘాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాం: అధ్యక్షుడు శ్రవణ్ కుమార్

నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు కొమ్ము శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, తమపై ఉంచిన బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తున్నామని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రతి కుటుంబానికి చేరువగా ఉండేలా పని చేస్తామని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, యువతకు మార్గనిర్దేశం, మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. అవసరమైన ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని హామీ ఇచ్చారు. “మనమంతా ఒక్కటిగా ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చు.. మన ఐకమత్యమే మన బలం.. మన సేవే మన గుర్తింపు” అనే స్ఫూర్తితో సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ సంఘం తొలి ఆత్మీయ సమ్మేళనం కుటుంబాల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్ తరాలకు ఐకమత్యం, మానవత్వం, సేవా స్ఫూర్తికి ఆదర్శంగా నిలిచేలా ఘనంగా ముగిసిన కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి పందుల సారయ్య వందన సమర్పణ గావించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..



**మియాపూర్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సమానత్వం, న్యాయం కోసం ధైర్యంగా పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆయన జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో "శ్రామిక శక్తి అవార్డు గ్రహీత" ఐఎన్టీయుసి రాష్ట్ర నాయకులు,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిసిసి కార్యదర్శి, జిహెచ్ఎంసి లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పాల్గొని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూపాపన్న గౌడ్ జీవితం ధైర్యానికి ప్రతీక ఆయన పోరాటం సమానత్వానికి స్ఫూర్తిగా ప్రజల కోసం నిలబడే ప్రతి ఒక్కరికీ ఆయన జీవితం మార్గదర్శకం అని అన్నారు.సామాన్య కుటుంబం నుంచి ఎదిగి, అన్యాయాన్ని ఎదురించి, ప్రజల హక్కులు మరియు స్వాభిమానం కోసం పోరాడిన పాపన్న గౌడ్ చరిత్ర తెలంగాణ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకం.పదవి కోసం కాదు ప్రజల కోసం పోరాటం. అధికారం కోసం కాదు సమానత్వం కోసం ఉద్యమం.స్వార్థం కోసం కాదు సమాజం కోసం సేవ. ఇదే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం మనకు అందించే గొప్ప సందేశం.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం మరియు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేద్దాం.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, బల్లింగ్ యాదగిరి గౌడ్, రమణ మూర్తి, సయ్యద్ గౌస్, ఓం ప్రకాష్ గౌడ్, రాచమల్ల నాగులు , కూన సత్యం గౌడ్, కనకమామిడి నరేందర్ గౌడ్, యాదగిరి గౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, కరుణాకర్ గౌడ్, ఇలియాస్ షరీఫ్, పల్లె మురళి గౌడ్, కావూరి ప్రసాద్, రవీందర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కృష్ణ గౌడ్, బాబుగౌడ్, సాయి కృష్ణ గౌడ్, ఏకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఎంఎస్ రాజు, నాగేశ్వరరావు, బాలకృష్ణ, గంగాల గణేష్ యాదవ్, తాండ్ర రామచందర్ గౌడ్, రాములు గౌడ్, నర్సింహ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, కామినేని వాసు,రాము, ఆనంద్ గౌడ్, సత్యనారాయణ, నర్సింగ్ రావు, లక్ష్మణ్ గుప్తా, శంకర్ గౌడ్, కృష్ణ, వెంకటేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, సత్య రెడ్డి, శంకర్, సుధాకర్, భాస్కర్ గౌడ్, వెంకటేష్, ముక్తార్, సాజిద్, విష్ణు, కృష్ణ , సత్యనారాయణ, శ్రీనివాస్ గుప్తా, రవి కుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూరు, భాగ్యలక్ష్మి, కల్పన ఏకాంత్ గౌడ్, అనిత, శేషిరేఖ, శ్రీజ రెడ్డి, జయ, పార్వతి, నాజియా మరియు వివిధ కుల సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చని కేంద్ర ప్రభుత్వాన్ని మార్చాలి

### - మార్పు జరిగే వరకు ప్రజలను మేల్కొల్పుతాం ఉద్యమిస్తాం..



**శేరిలింగంపల్లి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తీవ్రంగా విమర్శించారు.సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్సు యాత్ర సెప్టెంబర్ 17న సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు శేర్లింగంపల్లి నియోజకవర్గంలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి కె చందు యాదవ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో సిపిఐ శ్రేణులు, ప్రజలు బస్సు యాత్రకు కొత్తగూడ చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులకు గిట్టుబాటు ధరలు, నిత్యావసర ధరల నియంత్రణ, పేదలకు ఇళ్లు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు.దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ, సామాన్య ప్రజలపై భారాలు మోపడం బీజేపీ ప్రభుత్వ విధానంగా మారిందని ఆరోపించారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతులు–కార్మికుల సమస్యలపై కేంద్రం స్పందించకపోవడం ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని, ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన సాగిస్తే మార్పు తప్పదని జంగయ్య హెచ్చరించారు.ప్రజలను మతం, కులం, ప్రాంతం పేరుతో విభజించి అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించే రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల ఐక్యతను కాపాడుతూ రాజ్యాంగ హక్కులు, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.మార్పు జరగాలీ జరిగే వరకు ప్రజలను మేల్కొల్పుతాం ఉద్యమిస్తాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే సిపిఐ బస్సు యాత్ర లక్ష్యమని జంగయ్య తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, ప్రజల పక్షాన నిలబడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఆయన స్పష్టం చేశారు.హామీలు అమలు చేయాలి ప్రజలకు న్యాయం చేయాలి.ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి!మార్పు కోసం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలి!మార్పు జరిగే వరకు సిపిఐ పోరాటం ఆగదు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు పానుగంటి పర్వతాలు రాష్ట్ర సమితి సభ్యులు. బుద్దాల జంగయ్య రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ప్రభు లింగం, వంశీ వర్ధన్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మహిళా సమైక్య. ఏఐవైఎఫ్ నాయకులు శేరిలింగంపల్లి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కె చందుయాదవ్, కె వెంకటస్వామి డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూన సుధాకర్ జిల్లా ప్రజానాట్య మండల అధ్యక్షులు టి నితీష్, ధర్మ తేజ ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు టి వరలక్ష్మి మహిళా సమాఖ్య మండల కార్యదర్శి బి నారాయణ ఏఐటీయూసీ మండల అధ్యక్షులు జెట్టి శ్రీనివాస్ ఎం వెంకటేష్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి. కే శివకుమార్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్ నరసమ్మ , ఎం రామస్వామి, ఎస్ వాసు, కె ఖాసీం భాస్కర్, కృష్ణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

బుధవారం | హైదరాబాద్
19 - 08 - 2026
www.netisubhodaya.com
నేటి శుభోదయ


# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి..

### - కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలకు వ్యతిరేకంగా హైదర్ నగర్‌లో బీఆర్ఎస్ నిరసన..




**శేరిలింగంపల్లి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** టిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా హైదర్ నగర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తెలంగాణలో పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలనే డిమాండ్‌తో వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగా రావు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.హైదర్ నగర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, పేదల సంక్షేమ పథకాలను కొనసాగిం చేలా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. పేద కుటుంబాలకు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం అన్యాయం, పేదల సంక్షేమం కోసం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.అలాగే ప్రభుత్వ భూములను విక్రయించడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకి స్తూ,ప్రజా ఆస్తులను కాపాడేందుకు ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తాం పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలి ప్రభుత్వ భూములను కాపాడాలి అనే డిమాండ్‌తో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులునక్కాశ్రీనివాస్,వెంకటసుబ్బరాజు, ఖలీమ్, సంజీవ రెడ్డి, శివరావు, ఖదీర్, ఎం డి జమీర్ పప్పు ,మహిళలు మాధవి, శృతి, ఇందిర కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌక దుకాణాల్లో నో రైస్

### - దుకాణాల చుట్టూ తిరుగుతున్న లబ్దిదారులు



**ఖమ్మం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలో పలు చౌక దుకాణాల్లో బియ్యం అందుబాటులో లేవు. ముఖ్యంగా ఖమ్మం నగరంలోని బురహాన్పురం ప్రాంత చౌక దుకాణాల్లో పిడిఎస్ బియ్యం అందుబాటులో లేకపోవడంతో గత పది రోజులుగా లబ్ధిదారులు చౌక దుకాణాల చుట్టూ తిరుగున్నామని, చౌక దుకాణం వద్ద ఉదయం 6 గంటల నుంచే క్యూలో నిల్చున్నా బియ్యం అందే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే క్రమంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చౌక దుకాణాల వద్ద వేచి చూసినా బియ్యం రాకపోవడంతో ఎనిమిది గంటల ప్రాంతంలో లబ్ధిదారులు నిరాశతో వెను తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలకు సంబంధించి మూడు నెలల కోటాను ఈనెలలో అందించే ఏర్పాటు చేసింది. కానీ చౌక దుకాణాలకు సరిపడ బియ్యం రాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఖమ్మంనగరంలోని బురహాన్పురం ప్రాంతంలో ఉన్న చౌక దుకాణాలకు తక్షణమే బియ్యం సరఫరా చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# అవకతవకలకు అడ్డగా మారిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖానాపురం




**ఖమ్మం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** అక్రమ సంబంధాలకు అడ్డాగా మారిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖానాపురం శీర్షికపై విచారణకు వచ్చిన ఎంఈఓ ఖానాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెతికినాకొద్దీ దొరుకుతున్న అవకతవకలు ఆగస్టు 13 సాయంత్రం స్కూలు ఆవరణంలో ఉన్నటువంటి బాత్రూం నందు దొరికిన సదరు కాంట్రాక్టు మహిళకు సంబంధించిన విషయంపై విచారణకు వచ్చినటువంటి ఎంఈఓ స్కూల్ హెడ్మాస్టర్ ను వాటి విషయంపై ప్రశ్నించగా తెలివిగా నా దృష్టికి ఇటువంటి విషయము ఏమీ రాలేదు అని తప్పించుకునే ధోరణిలో తప్పుడు విషయాలను తెలియజేయడం కోసం మెరుపు. సదర్ కాంట్రాక్ట్ మహిళకు తాళాలు ఇచ్చి వెళ్లిన విషయం గురించి హెడ్మాస్టర్ ను ప్రశ్నించగా ఎప్పుడూ ఆ మహిళ దగ్గరే స్కూల్ తాళాలు ఉంటాయని చెప్పడం స్టోర్ ఆవరణలో జరిగినటువంటి అసభ్యకరమైన ప్రవర్తనకు ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఎంఈఓ సమక్షంలో తనకు ఏమీ తెలియనట్లు తెలియపరచడం వెనుక స్కూల్ హెడ్మాస్టర్ యొక్క ముఖ్య పాత్ర గురించి అక్కడికి వచ్చినటువంటి పిల్లల తల్లిదండ్రులు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. పిల్లల తల్లిదండ్రులు అక్కడికి వచ్చి హెడ్మాస్టర్ ను ప్రశ్నించగా తన తప్పు ఏమీ లేదు అని అంటూ అప్పటికప్పుడు సదర్ మహిళను ఉద్యోగంలో నుంచి తొలగిస్తున్నట్టు ఒక పేపర్ పై రాసి ఇవ్వటం జరిగింది. స్కూలు ప్రతిష్టను దిగజారుస్తూన్న సదర్ హెడ్మాస్టర్ పై ఎటువంటి చర్యలు తీసుకుంటారు, ముఖ్యంగా పిల్లలకు పెడుతున్నటువంటి మధ్యాహ్న భోజన పథకంలో అవకతవకలు ప్రభుత్వం ఇచ్చినటువంటి మెనూ ఫాలో అవ్వని సదరు కాంట్రాక్టర్ మెనూ ఫాలో అవ్వట్లేదని సదరు హెడ్మాస్టర్ ని ప్రశ్నించగా మా ఒక్క స్కూల్లోనే అవట్లను లేదా అన్ని స్కూళ్లలో అవటం లేదు మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు అని మీడియా ప్రతినిధులపై దురుసుగా ప్రవర్తించడం ఆశ్చర్యం. ప్రతి మంగళవారం ఉదయం రాగి జావా అన్నం కూరగాయల కూర సాంబారు ఈ మెనూ పాటించవలసి ఉంటుంది దీనికి విరుద్ధంగా అన్నం సాంబార్ ను మాత్రమే స్కూల్లో సప్లై చేస్తున్నారు. వీటి విషయంపై సదర్ కాంట్రాక్టర్ను ప్రశ్నించగా మాకు డీఈఓ ఒక్క కూర మాత్రమే పెట్టమని చెప్పేసి చెప్పారు అని బహిర్గతంగా ఇట్టి విషయాన్ని తెలియపరిచారు. ఇన్ని రోజులుగా ఇన్ని అవకతవకలకు జరుగుతున్న కనీసం పట్టించుకోని స్కూలు హెడ్మాస్టర్.

# మల్కాజిగిరి బీఆర్ఎస్‌కు షాక్

### మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్‌తో కలిసి కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు, కార్యకర్తలు



**మల్కాజిగిరి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్‌కు చెందిన ఉద్యమకారుడు, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో వీరంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రభుత్వ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో నరసింహస్వామి దేవాలయ మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు జీ. కృష్ణగౌడ్, జీ. జగమేష్‌గౌడ్, జీ. ఎల్లేష్, కే. శ్రీనివాస్‌రెడ్డి, ఏ. శ్రీనివాస్‌గౌడ్, మొగెందర్, దేవి, ఈశ్వర్, బాలరాజ్, సూరి, మల్లారెడ్డి, సాయి చారి, షేక్ అబ్బాస్, అబ్బన్న, నరసింహ, స్వామికుమార్, సైదులు, రాజు, విక్రమ్, రాజేష్, బోర్‌వెల్ శ్రీనివాస్, వెంకట్, రాజ్, లక్ష్మణ్ నాయక్‌తో పాటు పలువురు ఉన్నారు.పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడంతో మల్కాజిగిరి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయనే చర్చ ప్రారంభమైంది. రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# రోడ్డుకు అడ్డంగా నిర్మాణం

### పట్టాపై అనుమానాలు--- ఖమ్మం నగరం 28వ డివిజన్‌లో వివాదాస్పద నిర్మాణంపై స్థానికుల ఆగ్రహం



**ఖమ్మం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** నగరంలోని 28వ డివిజన్‌లో రోడ్డుకు అడ్డంగా చేపడుతున్న ఓ ఇంటి నిర్మాణం వివాదాస్పదంగా మారింది. ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు కలిగేలా రహదారి స్థలాన్ని ఆక్రమిస్తూ నిర్మాణం చేపడుతున్నారంటూ స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణానికి ఆధారంగా చూపుతున్న పట్టాపై కూడా అనుమానాలు ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు.

**2023. క్రితమే అడ్డుకున్న స్థానికులు**

స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం 1996 అంటే సుమారు 30 ఏళ్ల క్రితం ఇది గవర్నమెంట్ రోడ్డు అని మూడు డివిజన్ మాజీ కార్పొరేటర్లు చెప్తున్నారు. ఈ క్రమంలో నిర్మాణాన్ని అడ్డుకున్న కొందరు స్థానికులపై కేసులు కూడా నమోదయ్యాయని చెబుతున్నారు. అనంతరం సదరు స్థలానికి సంబంధించిన పత్రాల్లో ఓ పట్టాదారు బై నంబర్‌తో పట్టా సృష్టించినట్లుగా జరిగిన వ్యవహారంపై అభ్యంతరాలు తలెత్తడంతో అప్పటి వివాదం ముగిసిందని స్థానికులు పేర్కొంటున్నారు. అప్పటి నుంచి సదరు స్థలాన్ని ప్రభుత్వం రహదారి అవసరాలకు గుర్తిస్తూ వస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల అదే ప్రాంతంలో మెటల్ రోడ్డు నిర్మాణానికి సైతం అధికారులు నిధులు మంజూరు చేశారని వారు పేర్కొంటున్నారు. అలాంటి స్థలంలో ప్రస్తుతం మళ్లీ నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతుండటంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.తనకు పట్టా ఉందని చెబుతూ నిర్మాణం చేపడుతున్న వ్యక్తి, ప్రశ్నించిన స్థానికులతో పట్టా ఉందంటూ వాదిస్తున్నట్లు సమాచారం. అయితే సంబంధిత రెవెన్యూ కార్యాలయంలో భూమికి సంబంధించిన వివరాలను పరిశీలించగా పత్రాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. బై నంబర్లతో పత్రాలు సృష్టించారా? వాటికి చట్టబద్ధత ఉందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇదిలా ఉండగా కొంతమంది బ్రోకర్లు, మద్దతుదారులు సదరు స్థల యజమానిగా చెప్పుకుంటున్న వ్యక్తికి అండగా నిలుస్తూ అదే స్థలంలో నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో మరోసారి నిర్మాణాన్ని అడ్డుకునేందుకు స్థానికులు సమీకృతమవుతున్నారు. ఈ వివాదంపై పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు.రహదారి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. భూమి హక్కులు, పట్టా పత్రాలు, రహదారి హద్దులు, గతంలో జరిగిన రెవెన్యూ రికార్డులన్నింటినీ పరిశీలించి వాస్తవాలను తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. సమీపంలోని మూడు డివిజన్ల స్థానికులకు అవసరంగా ఉండే మూడు రోడ్ల సెంటర్లో అక్రమ నిర్మాణం చేపడితే ఆ రోడ్డు ద్వారా ప్రయాణించే స్థానికులకు వాహనాలకు అనేక ఇబ్బందులు తలెత్తుతాయని చెబుతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా రహదారి స్థలంలో నిర్మాణం చేపడుతున్న పనులను నిలిపివేసి, అవసరమైతే నిర్మాణాన్ని అడ్డుకోవాలని కోరుతున్నారు. ప్రజలకు, వాహనదారులకు భవిష్యత్‌లో తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున అధికారులు ఇప్పటికైనా స్పందించి వివాదానికి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కోనాయిగూడెం కంపు కొడుతుంది





**ఖమ్మం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** పాలకుల నిర్లక్ష్యం, ప్రజలకు శాపంగా మారుతుంది. మురుగు కాల్వలు శుభ్రం చేయక, చెత్త ట్రాక్టర్లు తిప్పక, చెత్త చెదారంతో నిండిన ఖాళీ స్థలాలు వెరసీ కంపు కొడుతుంది. ఇది ఎక్కడో కాదండి, నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం పంచాయతీ దుస్థితి. పంచాయతీ పాలకుల పట్టింపు లేక.. పంచాయతీ అధికారి పర్యవేక్షణ లేక పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతుంది. పంచాయతీలో ఉన్న వీధులలో మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవటంతో చెత్త చెదారం పేరుకపోయి, మురుగునీరు కదలక దుర్గంధం వెదజల్లుతుంది. గ్రామంలో ఫాగింగ్ విషయం ను ప్రజలు మరిచిపోయారు. దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పంచాయతీ ట్రాక్టర్ చెత్త సేకరణ కోసం నెల రోజులకొకసారి మాత్రమే గ్రామంలో తిప్పుతున్నారు. దీంతో ప్రజల ఇళ్లలో ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తున్నారు. ప్రజలు పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు పంచాయతీ పాలకుల పని తీరు పై చర్యలు తీసుకోవాలని, వెంటనే గ్రామంలో ఫాగింగ్ చేయించటం, మురుగు కాల్వలు శుభ్రం చేయించటం, ప్రతీ రోజు చెత్త సేకరణ కోసం పంచాయతీ ట్రాక్టర్ ను అన్ని వీధులలో తిప్పాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# శ్రావణమాసం తొలి మంగళవారం..
## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మల్కాజిగిరి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** శ్రావణమాసం తొలి మంగళవారం సందర్భంగా మల్కాజిగిరిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసం తొలి మంగళవారం కావడంతో ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, అనంతరం కలువ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం లలితా సహస్రనామ పారాయణం చేశారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగగా, భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రావణమాసంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం వల్ల కుటుంబానికి సుఖశాంతులు, సౌభాగ్యం కలుగుతాయని భక్తులు విశ్వసించారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఆయన సతీమణి మర్రి మమతారెడ్డి ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, అర్చకులు వారికి పూజా కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంజుల జగదీష్‌గౌడ్, మేకల సునీత రాము యాదవ్, శిరీష జితేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు సురేష్‌గుప్తా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. శ్రావణమాసం తొలి మంగళవారం సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం



**నేరెడ్ మెట్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** విద్యార్థులు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆనంద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన శిబిరానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డా. బండి రాజు మాట్లాడుతూ విద్యార్థులు, సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంటి సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా దృష్టి లోపాలను నివారించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు కంటి ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.శిబిరంలో వైద్య నిపుణులు దృష్టి సామర్థ్యాన్ని పరీక్షించడంతో పాటు కంటి సంబంధిత వ్యాధులను గుర్తించేందుకు సమగ్ర పరీక్షలు నిర్వహించారు. కంటిశుక్లం, గ్లాకోమా తదితర సమస్యలకు సంబంధించి ప్రత్యేకంగా పరీక్షలు చేశారు. కంటి సంరక్షణ, పరిశుభ్రత, రోజువారీ జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. పరీక్షల్లో సమస్యలు గుర్తించిన వారిని తదుపరి చికిత్స కోసం ఆనంద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు పంపించినట్లు నిర్వాహకులు తెలిపారు.కళాశాల జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో ఆనంద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. అడవి రాజు, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డా. కదిరి హరిత, డా. ఎడ్ల ప్రదీప్, విద్యా సమన్వయకర్తలు గుణాకర్, డా. మల్లిక, అంతర్గత నాణ్యత హామీ విభాగం సమన్వయకర్త డా. రాజేశ్‌కుమార్, ప్రొఫెసర్ వెంకటరెడ్డి, డా. యాదగిరి, డా. లలిత, స్వాతి, శైలజ తదితర అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది
## - సిపిఐ జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య.



**రాజేంద్రనగర్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య అన్నారు.సిపిఐ రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర నేడు రాజేంద్రనగర్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం రాజేంద్రనగర్ చౌరస్తా అంబేద్కర్ కూడలిలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ..ప్రజా చైతన్య బస్సు యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారి,సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు,పానుగంటి పర్వతాలు,బుద్దుల జంగయ్య,టి రామకృష్ణ,ఏం ప్రభు లింగం,శ్రీదేవి దేత్తు నాయక్,విద్యార్థి నాయకులు గార క్రాంతి,ఎస్.వంశి వర్ధన్ రెడ్డి,సుధాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్,శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి చందు యాదవ్,బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కన్యగారి లక్ష్మి,రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె విజయ నంద్ గౌడ్,కార్యాలయం కార్యదర్శి జి సత్యం,మహిళా సమాఖ్య మండల అధ్యక్షులు మునేశ్వరి మండల శాఖ కార్యదర్శి జె సదానంద గౌడ్,సిహెచ్ నర్సిరెడ్డి,పాండు,కృష్ణ,శ్రీరాములు,కె వాణి,ఎఐటియుసి మండల అధ్యక్షులు ఎండి సలీం,భవన నిర్మాణ నాయకులు శ్రీనివాస్,జంగయ్య,కె నాగార్జున చారి,మండల కార్యవర్గ సభ్యులు మౌనిక,జ్యోతి,బుజ్జి,పద్మ, శాలిని,కైలాసమ్మ,జిల్లాని,గంగారం,యువజన నాయకులు రాణి,ప్రభాకర్,ప్రజా నాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో అన్నప్రసాద వితరణ



**శామీర్‌పేట, ఆగష్టు 18, నేటి శుభోదయ :** శామీర్‌పేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ చేపట్టారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శామీర్‌పేటకు చెందిన దివంగత యాస్కి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఉపసర్పంచ్ యాస్కి సత్యనారాయణ గౌడ్, యాస్కి సాయిబాబా గౌడ్–మంగమ్మ దంపతులు, యాస్కి అభినవ్ గౌడ్, యాస్కి రమ్యశ్రీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.ఆలయానికి విచ్చేసిన భక్తులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, రాజీవ్ రహదారిపై ప్రయాణించే భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దివంగత యాస్కి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం ప్రతి ఒక్కరికీ అన్నప్రసాదం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భక్తులకు ఆహారం అందించడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని చాటుకోవచ్చన్నారు.అన్నప్రసాద వితరణ కార్యక్రమంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# న్యాయవనంది గ్రామంలో ఘనంగా గోపాల కల్వ



**నిజామాబాద్, ఆగష్టు 18, నేటి శుభోదయ :** సిరికొండ మండలంలోని న్యాయవనంది గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలు, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో సాంప్రదాయబద్ధంగా గోపాల్ కల్వ (ఉట్టి కొట్టే) వేడుకను ప్రజలందరూ కలిసికట్టుగా నిర్వహించారు. యువకులు, పిల్లలు ఎంతో ఉత్సాహంతో పిరమిడ్‌లా ఏర్పడి, ఎత్తులో కట్టిన ఉట్టిని కొట్టడానికి ఉత్సాహంగా ప్రయత్నించారు.గ్రామానికి చెందిన చిన్నపెద్ద, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కోలాహలంగా పాల్గొంటూ, జై శ్రీకృష్ణ స్మరణలతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెల్లివిరిసేలా, అందరూ ఐక్యంగా జరుపుకున్న ఈ వేడుక ఊరిలో ప్రత్యేక సందడిని నింపింది.

# మినీ జాబ్ మేళాకు విశేష స్పందన
## - వేల్పుల విజేత




**నిజామాబాద్, ఆగష్టు 18, నేటి శుభోదయ :** మంగళవారం స్థానిక జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది.ఇట్టి జాబ్ మేళాలో మూడు ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి.నిజామాబాద్ లోని స్థానిక ప్రూడెన్స్ హాస్పిటల్,అపోలో ఫార్మసీ,మహీంద్రా షోరూం లలో గల స్థానిక ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి.ప్రూడెన్స్ హాస్పిటల్లో నర్సులు,రిసెప్షనిస్ట్ ఖాళీలకు,అపోలో ఫార్మసీ నందు ఫార్మసిస్ట్,అసిస్టెంట్ ఫార్మసిస్టు,అప్రెంటిస్ ఖాళీలకు,మహేంద్ర షో రూమ్ లో మేనేజర్లు,మెకానిక్ లు,సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ఖాళీలకు ఇంటర్వ్యూ నిర్వహించబడ్డాయి.ఈ మినీ జాబ్ మేళాలో 168 మంది నిరుద్యోగులు పాల్గొనగా వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి 52 మందిని వివిధ ఖాళీలకు ఎంచుకున్నారు.వారికి వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు జిల్లా ఉపాధి కల్పనాదికారిణి వేల్పుల విజేత చేతుల మీదు గా అందచేశారు....వారికి జీతం 13,500 నుండి 18,000 వరకు ఇవ్వబడుతుంది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ....స్థానిక ఖాళీలు వెతికి నిరుద్యోగ యువత కోసం స్థానిక జాబ్ మేళా ఏర్పాటు చేయబడిందని,దానిని సద్వినియోగం చేసుకున్న యువకులకు,నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలియచేశారు.ఇకపై ప్రతినెల స్థానిక ఖాళీలతో జాబ్ మేళా నిర్వహిస్తామని ప్రకటించారు.గతంలో నిర్వహించిన విదేశీ మెగా జాబ్ మేళా నందు (4620) మంది నిరుద్యోగులు టామ్ కామ్ లో నమోదు కబడ్డారని,వారిలో మొదటి దశలో (120) మంది జర్మనీ దేశంలో ఉద్యోగాలకు ఎంపిక కాబడ్డారని తెలిపారు.వారి కొరకై వచ్చే వారంలో జర్మనీ భాష శిక్షణా తరగతులు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.అందరు నిరుద్యోగులు జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.ఇట్టి జాబ్ మేళా నందు హెచ్‌ఆర్ లు కిరీటి,మారుతి,జపానియాకార్యాలయ సిబ్బంది స్వాతి,అనిత్,సందీప్,సత్యనారాయణ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# తొండకూర్ గ్రామ సర్పంచ్ కి ఓటర్ జాబితా అందజేత



**నిజామాబాద్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** డోంకేశ్వర్ మండలం తొండకూర్ గ్రామంలో మంగళవారం నూతన ఓటర్ జాబితాను సర్పంచ్ అల్లారి గంగాధర్ కు జిపిఓ రాము,అంగన్వాడీ టీచర్ వినోద ఓటర్ జాబితాను అందజేశారు.జాబితాలోని వివరాలను పరిశీలించి ఓటర్ సంబంధించిన మార్పులు చేర్పులు తొలగింపులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవన్న,పంచాయితీ కార్యదర్శి ఉపేందర్,గ్రామస్తులు ఉన్నారు.

# హొన్నాజీపేట్ ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ వితరణ



**నిజామాబాద్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** ధర్పల్లి మండలం హొన్నాజీపేట్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి తన ఉదారతను చాటుకున్నారు. రూ. 14 వేల విలువైన 32 అంగుళాల స్మార్ట్ టీవీని గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు బహుకరించారు. డిజిటల్ బోధన ద్వారా విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా, వారి విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడేలా ఈ టీవీని అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పూర్వ విద్యార్థికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆగస్ట్ 24 నుంచి ఆటో,క్యాబ్,స్కూల్ వ్యాన్

# డ్రైవర్ల బంద్ ను జయప్రదం చేయండి.

### - ఆటో డ్రైవర్ల జేఏసీ పిలుపు.



**నిజామాబాద్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం ఆటో,రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆటో డ్రైవర్ల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి జరిగే ఆటో,క్యాబ్,స్కూల్ వ్యాన్ డ్రైవర్ల నిరవధిక బంద్ పోస్టర్లను జిల్లా కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటియుసి,బీ ఆ ర్టియు, సీఐ టియు, టీయుసీఐ , ఐ ఎ ఫ్టియు, యూటీయూసీ, టిఆ ర్టియు అనుబంధ ఆటో కార్మిక సంఘాల బాధ్యులు హన్మండ్లు, షాదుల్లా, ఉద్ధవ్, గంగాధర్, సుధాకర్, శివకుమార్, రాములు, శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఆర్టీసీ యాజమాన్యానికి ఈవీ ఆటోలను ఇవ్వాలనే ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు. ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఓలా, ఉబర్, రాపిడో యాప్ లకు బదులుగా ప్రభుత్వమే కొత్త యాప్ ను తీసుకురావాలన్నారు.ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12వేలు ఇవ్వాలన్నారు.రోజువారీగా ప్రజలకు సౌకర్యం కల్పించే ఆటో డ్రైవర్లకు ఈ చలాన్ ల నుంచి మినహాయించాలన్నారు.యాక్సిడెంట్ బీమాను కొనసాగించాలని,50 సంవత్సరాలు పూర్తయిన డ్రైవర్లకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం ఈనెల 24 నుండి జరిగే ఆటో,క్యాబ్,స్కూల్ వ్యాన్ డ్రైవర్ల నిరవధిక బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో జేఏసీ నాయకులు జబ్బార్, హుస్సేన్, విఠల్, అబ్దుల్, గఫార్, సురేందర్, గణేష్, అక్లక్, ఇమ్రాన్, శ్రీనివాస్, రాజు, కృష్ణ, ముజీబ్, ఇర్ఫాన్, రఫీయుద్దిన్, నర్సయ్య, ప్రభాకర్, నరేష్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రొంపల్లిలో వైభవంగా ఊరడమ్మ అమ్మవారి మకరతోరణోత్సవం



**వికారాబాద్, ఆగష్టు 18, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా రొంపల్లి: మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఊరడమ్మ అమ్మవారి మకరతోరణోత్సవం మంగళవారం వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 8:45 గంటల నుంచి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ మండల అధ్యక్షులు డాక్టర్ ఎం. రామచంద్రరావు దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌తో పాటు గ్రామ పెద్దలు చందు సింగ్, సంగమేశ్వర్, కృష్ణ గౌడ్, మల్లేశం, శ్రీకాంత్ రెడ్డి, నర్సింహులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజల సహకారంతో ఉత్సవం ఘనంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ఖమ్మం నగర రోడ్ల పరిశుభ్రతపై డిజిటల్ పర్యవేక్షణ

### - "ఖమ్మం క్లీన్‌అప్" యాప్ ప్రారంభం



**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా ఉంచే లక్ష్యంతో "క్లీన్ సిటీ ఇనిషియేటివ్" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా "ఖమ్మం క్లీన్‌అప్" మొబైల్ యాప్ ద్వారా నగరంలోని 60 డివిజన్ల పరిధిలో ఉన్న అన్ని రోడ్లను డిజిటలైజ్ చేసి, ఆయా రోడ్లను సంబంధిత శానిటేషన్ జవాన్లకు వారి లాగిన్ ద్వారా కేటాయించడం జరిగింది.ప్రతిరోజు కేటాయించిన రోడ్లను శుభ్రం చేసిన అనంతరం, సంబంధిత జవాన్లు రోడ్డు శుభ్రతకు సంబంధించిన ఫోటోలను యాప్‌లో అప్లోడ్ చేస్తారు. అప్లోడ్ చేసిన ఫోటోలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా విశ్లేషించి, రోడ్డు పరిశుభ్రంగా ఉంటే "గ్రీన్ గా" గా, పరిశుభ్రత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే "బ్లాక్" గా , శుభ్రం చేయని రోడ్లను " రెడ్" గా నమోదు చేయబడుతుంది.దీని ద్వారా నగరంలోని రోడ్లు ప్రతిరోజూ ఎంత మేరకు శుభ్రం అవుతున్నాయి, ఇంకా ఎన్ని రోడ్లు శుభ్రం చేయాల్సి ఉంది, ఏ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ అవసరం అనే అంశాలను రియల్‌టైమ్‌లో పర్యవేక్షించడం సాధ్యమవుతుంది. ప్రతిరోజూ శుభ్రం చేసిన రోడ్ల సంఖ్య, పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డివిజన్ వారీగా పరిశుభ్రత పరిస్థితి, రోజువారీ రోడ్డు శుభ్రత శాతం వంటి వివరాలను డిజిటల్‌గా మానిటరింగ్ చేయవచ్చు."ఖమ్మం క్లీన్‌అప్" యాప్ ద్వారా శానిటేషన్ సిబ్బంది పనితీరును పారదర్శకంగా పర్యవేక్షించడంతో పాటు, నగరంలోని ప్రతి రోడ్డును నిరంతరం శుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలను త్వరితగతిన తీసుకునే అవకాశం కలుగుతుంది.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఖమ్మం నగరాన్ని మరింత పరిశుభ్రమైన, స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నిరంతరం కృషి చేస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంగా app developer sahruday rao, environmental engineer, సానిటరీ జవాన్సుకు అవగాహన కల్పించడం జరిగింది.

# పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి

### - సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్

**వికారాబాద్, ఆగస్టు 18, నేటి శుభోదయ**
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలను గుర్తించి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్ పార్టీ అధిష్టానాన్ని కో రారు. కుల్కచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేని సమయంలోనూ అనేక కష్టనష్టాలను భరించి పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు లభించకపోవడం బాధాకరమన్నారు. తమ కుటుంబాలు తర తరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్నాయని, పార్టీ బలోపేతం కోసం జీవితాలను సైతం అంకితం చేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో అన్ని వర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలకు సముచిత అవకాశాలు కల్పించాలని సూచించారు.మండల స్థాయిలో పలువురు కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని, పార్టీ నాయకత్వం కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం వల్ల అయోమయ పరిస్థితి నెలకొందని తెలిపారు. సాధారణ కార్యకర్తలను నాయకులు పలకరించి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారి పదవీకాలం త్వరలో ముగియనున్న నేపథ్యంలో, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలను గుర్తించి వారికి అవకాశం కల్పించాలని కొమ్ము శ్రీనివాస్ కోరారు. కార్యకర్తల అసంతృప్తిని అధిష్టానం పరిగణనలోకి తీసుకుని పార్టీ శ్రేణుల్లో



నూతన ఉత్సాహం నింపేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# కేసి తండా గ్రామపంచాయతీ ఎం ఎల్ ఏ కి సమస్యల పై సర్పంచ్ లెటర్

### - గ్రామ సర్పంచ్ జర్పుల రమేష్

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18, నేటి శుభోదయ** : యాచారం మండల పరిధిలోని కేసి తండా గ్రామంలో గ్రామ సమస్యలే ప్రధానంగా గ్రామాన్ని అభివృద్ధి చేసే పద్ధతిలో సర్పంచ్ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మాల్ రంగారెడ్డికి నా యొక్క నమస్కారం నేను అనగా జరుపూల రమేష్ నాయక్ కేసి తండా గ్రామపంచాయతీ గిరిజన తండాలకు అభివృద్ధి కోసం ఎమ్మెల్యేకి లెటర్ ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్క పని చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.లేనిచో మళ్లీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ఆఫీస్ కి కలవాలని కూడా చెప్పడం



జరిగింది కాబట్టి కేసీ తండ గ్రామ ప్రజలు దృష్టిలో పెట్టుకొని అందరి ముందర ఈ లెటర్ ఇవ్వడం జరిగింది ఇవ్వని ఎడల గ్రామ ప్రజలే సమాధానం ఇవ్వాలి.విద్యుత్ శాఖ సంబంధించిన అధికారులకు మరమ్మత్తుల గురించి ఇవ్వడం జరిగింది.లెటర్ ప్యాడెనేజీ సంబంధించిన సిసి రోడ్లుఎస్ టి సప్లెన్ గిరిజన తండాలు అభివృద్ధికి మారుమూల గ్రామపంచాయతీ కాబట్టి అభివృద్ధి కోసం డబ్బులు రానీయెడల ఇది బాధాకరమైన విషయం లెటర్ లెటర్ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత వైద్య శిబిరం



**ఖమ్మం, ఆగస్టు 17, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్తంభాద్రి హాస్పిటల్‌లో విశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ ఈ వైద్య శిబిరంలో పాల్గొని రిటైర్డ్ పోలీసు అధికారులకు గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఆర్. రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి రుద్ర వెంకటనారాయణ నాయకత్వం వహించారు. వైద్య పరీక్షల్లో రిటైర్డ్ ఎస్ఐ సి.హెచ్. రంగారావుకు గుండె పనితీరులో సమస్యలు ఉన్నట్లు, గుండెలో బ్లాకులు ఉన్నట్లు గుర్తించిన డాక్టర్ హర్ష తేజ వెంటనే తగిన వైద్య చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్ష తేజ మాట్లాడుతూ గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయించుకోవడం ద్వారా గుండె సంబంధిత ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా వయస్సు పెరిగిన వారు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలు పాటించాలని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పలువురు విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సంఘం నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా విశ్రాంత పోలీసు అధికారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు.

# బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## - అమ్మాయి పల్లి గ్రామంలో ఘనంగా 376వ జయంతి వేడుకలు



**వనపర్తి, ఆగస్టు 18, నేటి శుభోదయ :** తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని మంగళవారం అమ్మాయి పల్లి గ్రామంలో గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 1650 ఆగస్టు 18న ప్రస్తుత జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో జన్మించిన పాపన్న గౌడ్ స్ఫూర్తిదాయకమైన పోరాట చరిత్ర. ఈ ఏడాది ఆయన 376వ జయంతి సందర్భంగా ప్రజలు, వివిధ సంఘాల నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నారు. సాధారణ కుటుంబంలో జన్మించిన పాపన్న చిన్ననాటి నుంచే అన్యాయాన్ని, దోపిడీని ప్రశ్నించే ధైర్యాన్ని ప్రదర్శించారు. అప్పటి సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో అణగారిన వర్గాల ప్రజలకు అండగా నిలిచి, వారిని సంఘటితం చేసి పోరాటానికి నడిపించారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన తన సహచరులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని పలు కోటలను స్వాధీనం చేసుకున్నట్లు చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి. ఖిలాషాపూర్ కేంద్రంగా తన పరిపాలనను విస్తరించారు.పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడిగా కాకుండా బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు. ఆధిపత్య పాలనకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన చొరవ నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తోంది. అందుకే ఆయనను తెలంగాణ చరిత్రలో తొలి బహుజన రాజుల్లో ఒకరిగా పలువురు చరిత్రకారులు, సామాజిక ఉద్యమకారులు గుర్తిస్తున్నారు. పాపన్న జీవిత చరిత్రలోని మరో విశేషం ఆయనతో కలిసి వివిధ వృత్తులు, సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు పోరాడటం. సమాజంలోని అణగారిన వర్గాలను ఏకం చేసి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన ఆయన ధైర్యం నేటికీ ప్రజలను ఆకట్టుకుంటోంది. ప్రతి సంవత్సరం ఆగస్టు 18న పాపన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2026లో 376వ జయంతి సందర్భంగా కూడా ఆయన చరిత్రను భావితరాలకు పరిచయం చేయాలని పలువురు పిలుపునిస్తున్నారు.పాపన్న చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, సమానత్వ భావనలను నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి. చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోవడానికి కారణం ఇదే. ఈ కార్యక్రమంలో అమ్మాయిపల్లి గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కుంటను పరిశీలించిన అధికారులు



**ఖమ్మం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో చింతల రామారావుకు చెందిన వ్యవసాయ కుంటను ఏపీవో కోటయ్య, టీఏ కృష్ణయ్య తదితర అధికారులు పరిశీలించారు. వ్యవసాయ కుంట నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.రైతులకు సాగునీటి వసతి కల్పించడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు వ్యవసాయ కుంటలు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. కుంట నిర్మాణ పనులను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గ్రామ కార్యదర్శి కొండపల్లి ఉమారాణి, మేట్ మడిపల్లి రామకృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది చాపలమడుగు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు

## - మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** తెలంగాణ వీరుడు, ధీరుడు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా ఎల్.బి. నగర్ చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి ధైర్యసాహసాలను, ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం స్ఫూర్తిగా తీసుకుని ప్రజల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి ఆశయాలు చిరస్మరణీయం..!ఆయన సేవలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం,ఈ కార్యక్రమం లో హయత్ నగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి గోవింద చారి,బీజేపీ నాయకులు రమణ, జిల్లా మహిళా నాయకులు పార్వతి,నాయకులు అరుణ్,బీజేవైఎం హయత్ నగర్ ప్రధాన కార్యదర్శి అభిలాష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు



**ఎల్బీనగర్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 376వ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ కూడలి వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ వీరత్వానికి,ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన గొప్ప యోధుడు.బహుజనుల హక్కుల కోసం పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.సామాజిక సమానత్వం,ప్రజల స్వేచ్ఛ కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.అణగారిన వర్గాల కోసం ఆయన చూపిన ధైర్యం,త్యాగం చిరస్మరణీయం.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,లింగాల రాహుల్ గౌడ్,మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం వైకుంఠధామం నిర్మాణంపై సమగ్ర విచారణ జరపాలి





**ఖమ్మం, ఆగస్టు 18, నేటి శుభోదయ :** మధిర మండలం బయ్యారం గ్రామంలో ప్రభుత్వ, కేంద్ర నిధులతో నిర్మించిన వైకుంఠధామం నిర్మాణం, నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.వైకుంఠధామం నిర్మాణానికి నిధులు ఎలా మంజూరయ్యాయి? ఎంత మొత్తం ఖర్చు చేశారు? పనులు ఎవరి ఆధ్వర్యంలో జరిగాయి? కాంట్రాక్టర్‌కు ఎంత చెల్లించారు? నిర్మాణం పూర్తయిన కొద్దికాలానికే శిథిలావస్థకు చేరడానికి కారణమేంటి? అనే అంశాలపై అధికారులు విచారణ చేయాలని కోరుతున్నారు.అలాగే, వైకుంఠ ధామం నిర్మాణం బయ్యారం క్రిస్టియన్ల కుటుంబాలకు అవసరం ఉందా, ఎంతవరకు ఉపయోగపడుతోంది, అప్పటి సర్పంచ్ మరియు కాంట్రాక్టర్ నిధులు నిర్దేశిత పనికే వినియోగించారా? లేదా నిధులు దుర్వినియోగం జరిగిందా ?అనే విషయాలను ఎం- బుక్, బిల్లులు, వోచర్లు, అనుమతులు, పంచాయతీ తీర్మానాలు, చెల్లింపు రికార్డులను పరిశీలించి తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు.వైకుంఠదామం నిర్మాణం పూర్తి చేసినట్టు చెప్తున్న అధికారులు ఎన్ని సంవత్సరాలు ఐన ప్రారంభానికి నోచుకోలేదు అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే అప్పటి సంబంధిత సర్పంచ్ కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని, ప్రభుత్వ నిధులను తిరిగి రాబట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జీవో 97 రద్దు చేయాలి.. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి

## - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




**వికారాబాద్, ఆగస్టు 18, నేటి శుభోదయ :** పాలిటెక్నిక్ విద్యార్థులపై ప్రభావం చూపుతున్న జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమానికి అనుమతి నిరాకరించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన చేపడితే, స్పీకర్ పర్యటన ఉందనే కారణంతో అనుమతి నిరాకరించడం సమంజసం కాదని ఆయన ప్రశ్నించారు.విద్యార్థుల నిరసనకు సంఘీభావం తెలిపిన ఆనంద్, ప్రజాస్వామ్యంలో విద్యార్థుల గొంతును వినాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నిరసనలకు అనుమతులు నిరాకరించడం ద్వారా సమస్య పరిష్కారం కాదని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, అధికారులు జీవో 97పై తక్షణమే పునరాలోచన చేసి దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.స్పీకర్ పర్యటన కంటే విద్యార్థుల భవిష్యత్తుకే ప్రాధాన్యత ఇవ్వాలని, నిరసనలకు అడ్డంకులు సృష్టించడం కాకుండా విద్యార్థుల సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని డాక్టర్ మెతుకు ఆనంద్ కోరారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620